ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -261 | పేజీలు - 12 వెల - 03/- | ఆదివారం 04 జనవరి 2026

# వెనిజులాపై అమెరికా దాడి

- డ్రగ్స్ పేరుతో చమురు కోసం దాడి
- కారకస్ సహా పలు ప్రాంతాల్లో బాంబుల మోత
- దేశంలో అత్యవసర పరిస్థితి
- అమెరికా కస్టడీలో మదురో దంపతులు
- తమ నేత ఆచూకీ చెప్పాలన్న వెనిజులా
- అమెరికాది క్రిమినల్ చర్య అంటూ ఖండన
- ట్రంప్ దూకుడును ఖండించిన దేశాలు



2లో.

# 14 మంది మావోయిస్టుల మృతి

**దక్షిణ బస్తర్ జిల్లా అడవుల్లో కాల్పుల మోత**

**ఉదయం 5.30 గంటలకు ప్రారంభమైన కాల్పులు**



ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులపై భద్రతా బలగాలు విరుచుకుపడుతున్నాయి. బీజాపూర్ జిల్లా దక్షిణ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 14 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఈ ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు చోటుచేసుకున్నాయి. దక్షిణ బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల సంచారం ఉందన్న సమాచారం అందడంతో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ) బృందాలు గాలింపు చర్యలు ప్రారంభించాయి. మిగతా 2లో...

# డ్రగ్స్ కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు

**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఈగల్ బృందం**

**ఆది కుమారుడు సుధీర్‌రెడ్డిపై కేసు నమోదు**



**హైదరాబాద్,జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**

కడప జిల్లా జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డితో పాటు మరొకరు డ్రగ్స్ తీసుకుంటుండగా హైదరాబాద్ 'ఈగల్' బృందం అధికారులు శనివారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. నానక్‌రాం గూడలోని గేటెడ్ కమ్యూనిటీలో కొంతమంది డ్రగ్స్ సేవిస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో ఈగల్ బృందం అధికారులు రంగంలో దిగారు. నార్సింగ్ పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ చేపట్టారు. గేటెడ్ కమ్యూనిటీలోనిమిగతా 2లో...

# కొండగట్టు అభివృద్ధికి సహకారం

## అంజన్న దయతోనే పునర్జన్మ

**-ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**-కొండగట్టు ఆలయంలో ప్రత్యేక పూజలు**

**-వసతిగదులు, దీక్షావిరమణ మండపానికి భూమిపూజ**



**కొండగట్టు జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**




ఆంజన్న ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ అన్నారు. కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో రూ.35.19 కోట్ల టీటీడీ నిధులతో దీక్ష విరమణ మండపం, 96 గదుల వసతి సముదాయ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పవన్ కల్యాణ్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తదితరులు ఘన స్వాగతం పలికారు.మిగతా 2లో...

# కొత్త ఏడాది పెట్టుబడుల కు కొత్త జోష్

**కొత్త ఏడాదికి శుభవార్తతో శ్రీకారం**

**ఇదే స్ఫూర్తితో మరిన్ని పెట్టుబడుల సాధనకు కృషి**

**ఏపీ టాప్‌లో నిలవడంపై సీఎం చంద్రబాబు**



అమరావతి,**జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**

పెట్టుబడుల సాధనలో దేశంలో ఏపీ అగ్రస్థానంలో నిలిచిందన్న వార్త రాష్ట్ర ప్రజలందరికీ గర్వించదగినదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీ నంబర్‌వన్ స్థానంలో ఉందంటూ బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికను ఉటంకిస్తూ ఫోర్బ్స్ ఇండియా తాజాగా ప్రచురించిన కథనంపై స్పందించారు. కొత్త ఏడాదిని ఉత్తేజకరమైన శుభవార్తతో ప్రారంభిస్తున్నామని, పాలకుల విజన్, సంస్కరణల ప్రభావాన్ని ఇది ప్రతిఫలిస్తోందని ఎక్స్‌లో పోస్టు చేశారు.మిగతా 2లో...

# స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

**సవరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ**

**ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క**



హైదరాబాద్,**జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు మిగతా 2లో...

# భాష ఓ ప్రపంచాన్ని సృష్టిస్తుంది

**బంధుత్వ బంధాలను ఏర్పాటు చేస్తుంది**

**అది లేకపోతే గుర్తింపు, గౌరవం ఉండదు**

**తెలుగు టీచర్లకు గౌరవమివ్వకుంటే అది సమాజమే కాదు**

**జిల్లా కోర్టు వరకూ ప్రొసీడింగ్స్ తెలుగులోనే ఉండాలి**

**ప్రపంచ తెలుగు మహాసభల్లో జస్టిస్ శ్రీ నరసింహ**



గుంటూరు, **జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**

: 'భాష కేవలం భావ వ్యక్తీకరణే కాదు. దానికి ఒక ప్రపంచాన్ని సృష్టించగలిగే బలం ఉంది. మనం రెండు బంధాలతో పుడతాం. ఒకటి మాతృ బంధం అయితే... రెండోది భాషా బంధం' అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీ నరసింహ అన్నారు.వి 2లో...

# గంజాయి రహిత రాష్ట్రమే లక్ష్యం



**డ్రగ్స్ నిర్మూలనకు ఇచ్ఛాపురం నాంది పలకాలి : హోం మంత్రి అనిత**

**వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి అడ్డాగా మార్చింది: కేంద్ర మంత్రి రామ్మోహన్**

**ముగిసిన 'అభ్యుదయం సైకిల్‌యాత్ర'**

**53 రోజుల్లో 1,300 కి.మీ. సాగిన యాత్ర**

ఇచ్ఛాపురం,**జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**

: "గంజాయి రహిత రాష్ట్రమే సీఎం చంద్రబాబు లక్ష్యం. దీనిలో భాగంగానే గతేడాది నవంబరు 13న ఉమ్మడి విశాఖ జిల్లా పాయకరావు పేట నుంచి ఇచ్ఛాపురం వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అభ్యుదయం సైకిల్ యాత్ర'కు శ్రీకారం చుట్టాం." అని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఇచ్ఛాపురంలోని సురంగిరాజా మైదానంలో శనివారం 'అభ్యుదయం సైకిల్ యాత్ర' ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. డ్రగ్స్ నిర్మూలనకు ఇచ్ఛాపురం నాంది పలకాలన్నారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ..మిగతా 2లో...

# ఉల్లి రైతులకు రూ.130 కోట్ల పరిహారం జమ

**అన్నదాతకు అండగా నిలిచిన చంద్రబాబు ప్రభుత్వం -మంత్రి అచ్చెన్నాయుడు**



6లో.

# దోషి కేసీఆరే

**ప్రాజెక్టులకు మరణశాసనం రాసింది ఆయనే**

**వాటిని ఏపీకి తనఖాపెట్టిన ఘనుడాయన**

**ప్రాణమున్నంత వరకు రాష్ట్ర ప్రయోజనాల కోసమే పని చేస్తా**

**మా చిత్తశుద్ధిని శంకిస్తే తోలుతీస్తామన్న వారి నాలుకలు కోస్తా**

**బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో బలమైన వాదనలు వినిపిస్తాం**

**'నీళ్లు-నిజాలు'పై అసెంబ్లీలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్‌రెడ్డి**

**ప్రయివేటు యూనివర్సిటీల బిల్లు ప్రతిపాదన**

**ఉభయసభలు సోమవారానికి వాయిదా**



హైదరాబాద్**జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణలోని పలు ప్రాజెక్టులకు మరణ శాసనం రాసిందే మాజీ సీఎం కేసీఆర్ అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ప్రాజెక్టును ఏపీకి తనఖా పెట్టిన ఘనుడాయనంటూ ఎద్దేవా చేశారు. చచ్చినా తెలంగాణ కోసమే.. బతికినా తెలంగాణ కోసమేమిగతా 2లో...

# కొండగట్టు అభివృద్ధికి సహకారం అందిస్తా






**(మొదటి పేజి తరువాయి)**
పవన్ పర్యటన సందర్భంగా పోలీసులు కొండగట్టు, నాచుపల్లి ప్రాంతాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.అభివాదం..సన్మానాలతో పవన్ పర్యటన–తరలివచ్చిన అభిమానులుజగిత్యాల, జనవరి3 (ఆంధ్రజ్యోతి): సెంటిమెంటు.. పూజలు.. అభివాదాలు.. సన్మానాలతో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ శనివారం జిల్లా పర్యటన కొనసాగింది. హైదరాబాద్ నుంచి చాపర్ ద్వారా కొడిమ్యాల మండలం జేఎన్‌టీయూ వద్ద గల హెలీప్యాడ్‌కు పవన్ కల్యాణ్ చేరుకున్నారు. అక్కడి నుంచి కాన్వాయ్ ద్వారా కొండగట్టు దేవస్థానానికి వచ్చారు. దారిపొడవుగా నిలిచి ఉన్న అభిమానులు, కార్యకర్తలకు పవన్ అభివాదం చేస్తూ వెళ్లారు. దేవస్థానానికి వచ్చిన పవన్ కల్యాణ్‌ను ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయంలో పలు పూజలను నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామి వారి దర్శనం అనంతరం పవన్‌కల్యాణ్‌ను అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. కొండగట్టుపైకి తరలివచ్చిన అభిమానులు, కార్యకర్తలు, భక్తులనుద్దేశించి కొద్దిసేపు ప్రసంగించారు. అనంతరం కొండగట్టు శివారులోని బృందావన్ ఫ్యామిలీ రిసార్ట్స్‌కు వెళ్లారు. దారి మధ్యలో జేఎన్‌టీయూ వద్ద కొద్దిసేపు ఆగి అభిమానులకు, జనసేన కార్యకర్తలకు అభివాదం చేశారు. బృందావన్ ఫ్యామిలీ రిసార్ట్స్‌లో అభిమానులు, కార్యకర్తలతో ఫొటోలు దిగారు. కొద్దిసేపు మీడియాతో ముచ్చటించారు. రిసార్ట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలోని వివిధ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలుపొందిన 148 మంది సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లను అభినందించారు. జన సేన కార్యకర్తలతో కొద్దిసేపు భేటీ అయ్యారు. పలు రాజకీయ అంశాలు, ఇతర అంశాలపై జనసేన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి కాన్వాయ్ ద్వారా జేఎన్‌టీయూ వద్ద హెలీప్యాడ్ ప్రాంతానికి వెళ్లి చాపర్ ద్వారా తిరుగు ప్రయాణం అయ్యారు. జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చారు. జైజై జనసేన అంటూ అభిమానులు నినాదాలు చేశారు.

# వెనిజులాపై అమెరికా దాడి

కారకస్ : మొత్తానికి అందరూ ఊహిస్తున్నదే జరిగింది. చమురుపై పెత్తనం కోసం తమకు పక్కలో బల్లెంలా నిలిచిన వెనిజులాపై అమెరికా దారుణంగా విరుచుకుపడింది. శనివారం తెల్లవారు జామున రాజధాని కారకస్ నగరంపై అమెరికా సైనిక బలగాలు పెద్ద ఎత్తున దాడులు జరిపాయి. అధ్యక్షుడు మదురోను, ఆయన భార్యను దేశం నుంచి తరలించాయి. వారిద్దరూ తమ అధీనంలోనే వున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా ప్రకటించారు. తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ఈ విషయాన్ని వెల్లడించిన ట్రంప్, అమెరికా లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బలగాల సహకారంతో పని పూర్తి చేశామన్నారు. మదురోపై క్రిమినల్ అభియోగాల విచారణ వుంటుందని చెప్పారు. వెనిజులాలోని పలు రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగినట్లు వార్తలందాయి. శనివారం తెల్లవారు జాము నుంచి చాలా వేగంగా ఈ పరిణామాలన్నీ చోటు చేసుకున్నాయి.వెనిజులా గగనతలాన్ని ఉపయోగించవద్దంటూ దాడులకు ముందుగానే అమెరికా విమానయాన సంస్థలకు హెచ్చరికలు జారీ చేసింది. మరోవైపు దేశంలోని పలు ప్రాంతాల్లో సైనిక స్థావరాలు, నివాస సముదాయాలే లక్ష్యంగా దాడులు జరిగాయని వెనిజులా ఉపాధ్యక్షురాలు డెల్సీ రొడ్రిగజ్ తెలిపారు. ప్రభుత్వ టీవీతో టెలిఫోన్‌లో మాట్లాడుతూ ఆమె, తమ అధ్యక్షుడు ఆయన భార్య జీవించి వున్నారా లేదా చెప్పాలని, ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. అమెరికా ఆర్మీలో అత్యున్నత మిషన్ యూనిట్ అయిన ఎలైట్ డెల్టా ఫోర్స్ సభ్యులు మదురో దంపతులను కస్టడీలోకి తీసుకున్నట్లు మీడియా వార్తలు పేర్కొన్నాయి. కాగా అమెరికా మిలటరీ చర్యను పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. అంతర్జాతీయంగా తీవ్ర నిరసనలు వ్యక్త మవుతున్నాయి. తొలుత శనివారం తెల్లవారు జామున రాజధాని నగరంలో ఏడు చోట్ల పేలుళ్ళు సంభవించాయి.నగరంలో పలు చోట్ల దట్టమైన పొగ కమ్ముకున్న, ప్రజలు వీధుల్లో పరుగులు పెడుతున్న దృశ్యాలు కనిపించాయి. కారకస్ గగనతలంలో పలు అమెరికా చినూక్ మిలటరీ హెలికాప్టర్లు చక్కర్లు కొడుతున్న వీడియోతో సహా ఇందుకు సంబంధించి సోషల్ మీడియాలో పలు వీడియోలు బయటకు వచ్చాయి. బాంబు దాడుల కారణంగా కారకస్‌లోని మిలటరీ బేస్‌తో సహా పలు ప్రాంతాల్లో అంధకారం అలుముకుంది. తక్కువ ఎత్తులో ఎగురుతున్న విమానాల శబ్దాలు కూడా వినిపించాయని అధికారులు తెలిపారు. నెలల తరబడి తమపై ఒత్తిడి తేవడానికి ప్రయత్నాలు సాగించిన ట్రంప్ చివరకు పౌర, సైనిక స్థావరాలపై దాడులకు తెగించారని మదురో ప్రభుత్వం విమర్శించింది.దేశంలో అత్యవసర పరిస్థితి విధిస్తున్నట్లు ప్రకటించింది. పెద్ద ఎత్తున సైనిక బలగాలను మోహరించినట్టు తెలిపింది. పదాతి, నావికా, వైమానిక బలగాలను అప్రమత్తం చేసినట్టు తెలిపింది. 'మన గడ్డపై అమెరికా బలగాలు విచక్షణారహితంగా దాడులకు బరితెగించాయి. వారి యుద్ధ విమానాల నుంచి క్షిపణులు, రాకెట్లు మన ప్రజల ఆవాసాలపై విరుచుకుపడుతున్నాయి." అని వెనిజులా రక్షణ మంత్రి వ్లాదిమిర్ పాడ్రినో లోపెజ్ సోషల్ మీడియాలో వీడియో ప్రకటన చేశారు. దక్షిణ కారకస్‌లోని అతి పెద్ద మిలటరీ సముదాయంపై, మిరాండా, అరగ్వా, లా గుయిరా, రాష్ట్రాల్లో కూడా దాడులు జరిగాయని లోపెజ్ తెలిపారు. ఈ దాడులతో జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలను అంచనా వేస్తున్నట్టు తెలిపారు.

# దోషి కేసీఆరే



**(మొదటి పేజి తరువాయి)**
..ప్రాణమున్నంత వరకు తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసమే పని చేస్తాం%ౌ%' అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలన్నదే తమ ఆలోచనని ఆయన తెలిపారు. 'దేవుడి మీద ఆన.. నేను ఉన్నంత వరకు తెలంగాణ ప్రజల హక్కులకు భంగం కలగనీయను%ౌ%' అని సీఎం భావోద్వేగంతో చెప్పారు. ఈ విషయంలో తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని శంకించొద్దని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు హితవు పలికారు. అలా చేస్తే తమ తోలు తీస్తామన్న వారి నాలుకలు కోస్తామంటూ ఘాటుగా హెచ్చరించారు.శనివారం శాసనసభలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ 'నీళ్లు–నిజాలు' అనే అంశంపై స్వల్పకాలిక చర్చను చేపట్టారు. అంతకుముందు సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను ఇచ్చారు. అనంతరం జరిగిన చర్చలో%ౌ%కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు పాల్గొన్నారు. వారు లేవనెత్తిన పలు అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ%ౌ% అంకెలు, సంఖ్యలు, గణాంకాలతో కూడిన వివరాలను ఉదహరిస్తూ సుదీర్ఘంగా ప్రసంగించారు. రాత్రి 7.22 గంటలకు మొదలైన ఆయన ప్రసంగం రాత్రి 10 గంటలకు ముగిసింది. ఈ సందర్భంగా సీఎం%ౌ% ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్‌పైన, మాజీ మంత్రి హరీశ్‌రావుపైన, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైన ఆయన నిప్పులు చెరిగారు. కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్ సభ్యులెవరూ సభకు రాకపోవటాన్ని ప్రస్తావిస్తూ సెటైర్లు, వ్యంగ్యాస్త్రాలతో కూడిన విమర్శలను గుప్పించారు.బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌లో రాష్ట్రం తరపున బలమైన వాదనలను వినిపించటం ద్వారా ఏడాదిలోగా అన్ని ప్రాజెక్టులకు అనుమతులు తెప్పిస్తామనే ఆశాభావాన్ని సీఎం ఈ సందర్భంగా వ్యక్తం చేశారు. తద్వారా వాటిని పూర్తి చేస్తామంటూ హామీనిచ్చారు. తెలంగాణ నీటి వాటాల విషయంలో ఎవ్వరితోనైనా కలబడతాం తప్ప తలవంచబోమని ఆయన స్పష్టం చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లు, అనుభవజ్ఞులు, మేధావులు, ఉన్నత విద్యావంతులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రిగా ప్రజలకు సేవ చేసే అదృష్టం తనకే దక్కిందని చెప్పారు. అలాంటి ప్రజల రుణం తీర్చుకునేందుకు శాయశక్తులా కష్టపడతానని తెలిపారు. నీటి వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ అసెంబ్లీ బయట గగ్గోలు పెడుతున్న బీఆర్ఎస్ అధినేత, ఆ పార్టీ నేతలు.. సభకు ఎందుకు రావటం లేదని ప్రశ్నించారు.

శాసనసభకే రానప్పుడు వారికి ఎమ్మెల్యే పదవులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవులు ఎందుకంటూ ప్రశ్నించారు. గతంలో ఏపీ మాజీ సీఎం జగన్‌ను తన ఇంటికి పిలిపించి, పంచభక్ష్య పరమాన్నం పెట్టిన కేసీఆర్.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు ఓకే చెప్పారంటూ ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి ఏపీ సీఎం చంద్రబాబుపై ఒత్తిడి చేసి, కేంద్రాన్ని ఒప్పించి, మెప్పించి, ఆ స్కీమ్‌ను నిలుపుదల చేయించామని వివరించారు. ఇదీ తమ చిత్తశుద్ధంటూ వ్యాఖ్యానించారు. విషయం, సబ్జెక్టు ఉన్న వారిని వ్యక్తులుగా తాము గౌరవిస్తామని, అదే సమయంలో హక్కులకు భంగం కలిగిస్తే మాత్రం తిరగబడతామని హెచ్చరించారు. అందువల్ల మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గరపెట్టుకుని మాట్లాడాలంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి రేవంత్ హితవు పలికారు.

**రూ.55 వేల కోట్ల కోసమే**

పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి జూరాల వద్ద ప్రారంభించాల్సిన దాన్ని, శ్రీశైలం వరకు పొడిగించటం వెనుక పెద్ద కతే ఉందని సీఎం ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లతో కలిసి రూ.55 వేల కోట్లను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇలాంటి స్కెచ్‌ను వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన దుర్మార్గం వల్ల ఆ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరారూ నీరివ్వలేదని విమర్శించారు. 'పాలమూరు–రంగారెడ్డి' అనేది కేవలం తాగునీటి కోసం ఉద్దేశించి తప్ప సాగునీటి ప్రాజెక్టు కాదంటూ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి సుప్రీంకోర్టు దాకా గగ్గోలు పెట్టింది బీఆర్ఎస్ నేతలు, ఆనాటి సీఎం కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు. వారు చేసిన ఈ నిర్వాకం వల్ల ఎన్జీటీ రాష్ట్ర ప్రభుత్వానికి భారీ ఎత్తున పెనాల్టీలు విధించిందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్‌కు సాగునీటిని ఇవ్వాలి, అక్కడకు పరిశ్రమలు రప్పించాలనే ఉద్దేశమే కేసీఆర్‌కు లేదని దుయ్యబట్టారు. అందువల్లే పాలమూరు–రంగారెడ్డిని పక్కనబెట్టారని విమర్శించారు.

## 10 నుంచి ఉపాధి హామీ బచావో సంగ్రామ్




న్యూఢిల్లీ, **జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం(ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ)ను పునరుద్ధరించాలని, దాని స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీరామ్‌జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ 45 రోజుల పాటు దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహించనుంది. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ బచావో సంగ్రామ్ పేరిట ఈనెల 10వ తేదీ నుంచి వచ్చే నెల 25వ తేదీ వరకు ఈ ఉద్యమాన్ని నిర్వహించనున్నట్టు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శులు కేసీ వేణుగోపాల్, జైరామ్ రమేశ్ శనివారం ఢిల్లీలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 10న జిల్లా స్థాయిలో విలేకరుల సమావేశాలు నిర్వహించి, రోజంతా నిరాహారదీక్షలు చేస్తామని, 11న జిల్లా ప్రధాన కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహిస్తామని చెప్పారు. 12 నుంచి 29 వరకు అన్ని గ్రామాల్లో పంచాయతీ స్థాయి సమావేశాలు, ఇంటింటికీ తిరిగి చైతన్యం కలిగించే కార్యక్ర మాలు నిర్వహిస్తామని తెలిపారు. 30న వార్డు స్థాయిలో శాంతియుత ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 15వ తేదీ వరకు విధాన సభల వద్ద రాష్ట్రస్థాయి ఘెరావ్‌లు, ఫిబ్రవరి 16 నుంచి 25 వరకు నాలుగు ప్రధాన ర్యాలీలు నిర్వహించనున్నట్టు తెలిపారు.

## డ్రగ్స్ కేసులో బీజేపీ ఎమ్మెల్యే కుమారుడు

**(మొదటి పేజి తరువాయి)**
ఓ ఇంట్లోకి ప్రవేశించిన పోలీసు బృందానికి సుధీర్ రెడ్డితో పాటు మరో వ్యక్తి డ్రగ్స్ తీసుకుంటూ కనిపించడంతో మత్తు పదార్థాలతోపాటు వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం.. పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లి టెస్టులు చేయగా ఇద్దరికీ పాజిటివ్ వచ్చింది. దీంతో వీరిని డీ అడిక్షన్ కేంద్రానికి తరలించారు. సుధీర్‌రెడ్డి గతంలో రెండు సార్లు మత్తు పదార్థాలు తీసుకుంటూ పోలీసులకు పట్టుబడిన నేపథ్యంలో అతనిపై ఈగల్ బృందాలు నిఘాను కొనసాగించాయి. తాజాగా మూడోసారి పట్టుబడటంతో డీ అడిక్షన్ సెంటర్‌కు పంపించామని పోలీసులు తెలిపారు. మరోవైపు, సుధీర్‌కు డ్రగ్స్ సరఫరా చేసిన వారెవరు?, తరచు ఇంటికే ఎలా అందుతున్నాయి?.. అనే కోణంలో విచారణ చేస్తున్నట్టు ఈగల్ అధికారులు చెప్పారు.

## కొత్త ఏడాది పెట్టుబడుల కు కొత్త జోష్

**(మొదటి పేజి తరువాయి)**
స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, ఎస్క్రో ఖాతాల ప్రకటన, తక్కువ సమయంలో అనుమతులు, ప్రోత్సాహకాలను అందించడం వంటివన్నీ పెట్టుబడుల్లో ఏపీని అగ్రస్థానంలో నిలబెట్టాయని పేర్కొన్నారు. తమ వ్యాపారాభివృద్ధికి ఏపీని గమ్యస్థానంగా ఎంచుకున్న పెట్టుబడిదారులకు, వారు ఏపీపై ఉంచిన నమ్మకానికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఈ మైలురాయి ఒక ముగింపుగా భావించడం లేదని, నిరంతరం కొనసాగే పురోగతికి ఓ పునాదిగా భావిస్తున్నానని అన్నారు. ఈ స్ఫూర్తితో రాష్ట్ర సుస్థిరాభివృద్ధికి, మరిన్ని పెట్టుబడులను రాబట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

## గంజాయి రహిత రాష్ట్రమే లక్ష్యం

**(మొదటి పేజి తరువాయి)**
గత ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి కేపిటల్‌గా మార్చేసిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తోందని అన్నారు.'అభ్యుదయం' సాగిందిలా..పోలీస్ శాఖ నిర్వహించిన అభ్యుదయం సైకిల్‌యాత్ర నాలుగు జిల్లాల పరిధిలో 53 రోజులపాటు నిర్విరామంగా 1,300 కిలోమీటర్ల మేర సాగింది. గతేడాది నవంబరు 21న అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభమైన యాత్ర.. శనివారం ఇచ్ఛాపురంలో ముగిసింది. విశాఖ రేంజ్ డీఐజీ గోపినాథ్ జెట్టీతోపాటు ఐదు జిల్లాల ఎస్పీల పర్యవేక్షణలో యాత్ర సాగింది. శ్రీకాకుళం జిల్లాలో గత ఏడాది డిసెంబరు 15న ఈ సైకిల్ యాత్ర ప్రవేశించింది. దారి పొడవునా గంజాయి వంటి నిషేధిత మత్తు పదార్థాల రవాణా, వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై కళారూపాలతో అవగాహన కల్పించారు.

## 14 మంది మావోయిస్టుల మృతి

**(మొదటి పేజి తరువాయి)**
ఈ క్రమంలో ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో అటవీ ప్రాంతంలో దాగి ఉన్న మావోయిస్టులు ఒక్కసారిగా కాల్పులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. భద్రతా బలగాలు కూడా వెంటనే ప్రతిస్పందించడంతో రెండు వైపులా ఎదురుకాల్పులు జరిగాయి.కాల్పులు ముగిసిన తర్వాత ఆ ప్రాంతాన్ని పూర్తిగా జల్లెడ పట్టిన భద్రతా బలగాలకు 12 మంది మావోయిస్టుల మృతదేహాలు లభ్యమయ్యాయి. ఘటనా స్థలిలో 3 ఏకే–47 రైఫిళ్లతో పాటు, పలు ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అయితే, ఆ ప్రాంతంలో ఇంకా మావోయిస్టులు ఉండే అవకాశముందని భావిస్తున్న భద్రతా బలగాలు సెర్చ్ ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి.జవాన్ల భద్రతను దృష్టిలో పెట్టుకుని ఎన్‌కౌంటర్ జరిగిన కచ్చితమైన ప్రదేశాన్ని అధికారులు ప్రస్తుతం బయటకు వెల్లడించలేదు. పూర్తి వివరాలు గాలింపు చర్యలు ముగిసిన తర్వాత వెల్లడించే అవకాశం ఉందని పోలీసు వర్గాలు తెలిపాయి.

## భాష ఓ ప్రపంచాన్ని సృష్టిస్తుంది

**(మొదటి పేజి తరువాయి)**
శనివారం గుంటూరులో ప్రారంభమైన తెలుగు మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు కేశిరాజు(గజల్) శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో జస్టిస్ శ్రీ నరసింహ మాతృభాష ప్రాధాన్యతను వివరించారు. 'రాజ్యాంగంలో మూడు ముఖ్యమైన విషయాలు గురించి చెప్పారు. ఒకటి స్వేచ్ఛ, రెండోది సమానత్వం. మూడో దానికి రాజ్యాంగంలో ఏ పదం వాడినా, వాడకపోయినా దానిని తెలుగులో బంధుత్వం అని చెప్పుకోవచ్చు. ఇది చాలా పెద్ద విషయం. బంధుత్వంలో ఉన్న తత్త్వం... కలిపి ఉంచడం. మనమందరం భాష వలన బంధువులం. బంధుత్వం వల్ల గుర్తింపు కలుగుతుంది. ఇతనెవరు అంటే... ఆ బంధం మూలంగా తెలుగువాడు అంటాం. భాష జీవం పోసుకొన్న మనిషిలాంటిదే. మనతోపాటే మనస్సులో, ఆత్మలో ఉంటుంది. వాడుక లేకపోతే మనిషిలానే క్షీణమైపోతుంది. అందుకే భాషని కాపాడుకోవడం చాలా ముఖ్యం. వాడుక లేనిదే భాష ఉండదు. మనకు గౌరవం, గుర్తింపు, బంధం ఉండదు. భాషని వాడుకలో ఉంచుకోవాలంటే పరిపాలన, అధికారిక వ్యవహారాల్లో తప్పనిసరి చేయాలి. జిల్లా కోర్టు వరకు ప్రొసీడింగ్స్ తెలుగు భాషలోనే ఉండాలి. పాఠశాలల్లో తప్పనిసరిగా తెలుగు భాషని అమలు చేయాలి. తెలుగు ఉపాధ్యాయులకు తగిన గౌరవం ఇవ్వడం లేదనేది నా భావన. తెలుగు టీచర్లకి కాళ్లు కడిగి దండం పెట్టాలి. తెలుగు ఉపాధ్యాయులను గౌరవించకపోతే అది సమాజమే కాదు. వారికి గౌరవం ఇచ్చి, కాపాడుకుంటే భాషను కాపాడుకోగలుగుతాం. మంచి నడవడిక తల్లిదండ్రుల పెంపకంలో ఉంటుంది. దానికి భాష తోడౌతుంది. చిన్నప్పటి నుంచి చందమామ పాటలు, చిన్న సామెతలు చెబితే అవి వ్యక్తిత్వంలో ఇమిడిపోతాయి' అని జస్టిస్ శ్రీ నరసింహ వివరించారు.ాదీచీ ఛానల్ ఫాలో అవ్వండిఎన్‌టీఆర్ కళావేదికపై కార్యక్రమాలు అభినందనీయం: స్పీకర్ అయ్యన్నతెలుగుని దేశ, విదేశాలకు చాటి చెప్పిన ఎన్‌టీఆర్ కళావేదికపై తెలుగు మహాసభ కార్యక్రమాలు జరుగుతుండటం అభినందనీయమని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు అన్నారు. 'మాతృ భాషని మరిచిపోతే అమ్మని మరిచినట్లే. తెలుగు భాషని ఎలా ముందుకు తీసుకెళ్లాల్లో ఈ సభల్లో చర్చించి ఆ ప్రతిపాదనలను అందజేస్తే నేను అసెంబ్లీలో చర్చకు పెట్టి ఆమోదం పొందేలా చేస్తా. ఈ మూడు రోజులు ఇక్కడే ఉండి తెలుగు మహాసభలను పర్యవేక్షిస్తా' అని అన్నారు. హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ గోడ రఘురాం మాట్లాడుతూ... 'అనతికాలంలో జిల్లా స్థాయి కోర్టుల్లో తీర్పులు తెలుగులో ఇస్తే భాషకు కొంత ప్రోత్సాహం కలుగుతుంది. ఆ దిశగా మనం ప్రయత్నం చేయాలి. న్యాయవృత్తిలో ఉండే ఎన్నో కీలకమైన పదాలకు తెలుగు పర్యాయపదాలు అనువర్తింప చేసుకోవాలి' అని అన్నారు. కనీసం ఎనిమిదో తరగతి వరకు తెలుగు మీడియంలోనే పాఠశాలల్లో విద్యార్థులకు బోధన జరగాలని సీబీఐ విశ్రాంత జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. కార్యక్రమంలో విశ్వయోగి విశ్వంజీ మహరాజ్, కొప్పరపు కవుల సాహితీపీఠం నుంచి మా శర్మ, మహాసభల సమన్వయకర్త రామచంద్రరాజు, తానా పూర్వ అధ్యక్షుడు తోటకూర ప్రసాదు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.వైభవంగా ప్రారంభమైన తెలుగు మహాసభలుఆంధ్ర సారస్వత పరిషత్ మూడో ప్రపంచ తెలుగు మహాసభలు – 2026 గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక నగర ప్రాంగణంలో శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అన్నమయ్య కీర్తనల సహస్ర గళార్చనలు, వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, గీతాలాపనలు, కవి సమ్మేళనాలతో ప్రాంగణమంతటా తెలుగుదనం తొణికిసలాడింది. తెలుగుతల్లి, వేంకటేశ్వరస్వామి, ఎన్‌టీ రామారావు విగ్రహాలతో ప్రధాన వేదిక కళకళలాడింది. మొత్తం ఐదు వేదికల మీద వివిధ కార్యక్రమాలు ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగాయి. దేశ, విదేశాల నుంచి తెలుగు భాషాప్రియులు తరలివచ్చారు.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

**(మొదటి పేజి తరువాయి)**
కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్టపరంగా అర్హత సాధించారు. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

--------------

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
ఆదివారం 04 జనవరి 2026

## నాదెండ్ల బ్రహ్మం చౌదరి ప్రమాణ స్వీకారం కి హాజరైన ఓర్వకల్లు మండల కన్వీనర్ నాగిరెడ్డి



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజున,విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి ప్రమాణస్వీకారం మహోత్సవానికి హాజరై అభినందనలు తెలిపిన ఓర్వకల్లు టిడిపిమండల అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి మరియు చెరుకూరి చక్రవర్తి నాయుడు

## ఉగాది లోపు హౌసింగ్ లబ్ధిదారులంతా స్వంత ఇళ్లలోకి వెళ్లాలి : సీఈఓ జడ్పీ



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 3,( రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలంలో గృహ నిర్మాణం పురోగతిపై సమీక్ష సీఈఓ జడ్పీ మన మండల్ కాన్స్టిట్యుయెన్సీ స్పెషల్ ఆఫీసర్గా వ్యవహరిస్తున్న నేపథ్యంలో మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ స్టాఫ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఉగాది పండుగ లోపు అన్ని హౌసింగ్ లబ్ధిదారులు తమ స్వంత ఇళ్లలో నివసించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న గృహాలను వెంటనే ప్రూఫ్ లెవెల్కు తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీటీవో, డిప్యూటీ ఎంపీడీవో, ఏవో, హౌసింగ్ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు. సీఈఓ గారి సూచనల మేరకు నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తామని అధికారులు తెలిపారు.

## రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా



**ఓర్వకల్ ప్రతినిధి, జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజున,స్థానిక ఓర్వకల్లు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లాల కార్యదర్శి బాలకృష్ణ నాయక్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన,ఎపి ఎమ్ బిసి సమిక్ష సంఘం, నాయకులు వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా రావడం జరిగింది, అనంతరం జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం రామచంద్రారెడ్డి, అలాగే రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్ లు మాట్లాడుతూ,సావిత్రిబాయి పూలే (1831-1897) భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు మరియు సంఘ సంస్కర్త, ఆమె మరియు ఆమె భర్త జ్యోతిబా పూలే స్త్రీ, దళిత విద్య కోసం మహారాష్ట్రలో కృషి చేసి, 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాల ప్రారంభించారు, ఈ క్రమంలో కులతత్వం, పురుషాధిక్యత నుండి ఎన్నో అవమానాలు, దాడులను ఎదుర్కొన్నారు, కానీ అజ్ఞానాన్ని అంతం చేయడానికి విద్యే మార్గమని నమ్మి, చివరికి ప్లేగు వ్యాధికి చికిత్స చేస్తూ 1897లో మరణించారు, ఆమె కృషి మహిళా చైతన్యానికి, సామాజిక సమానత్వానికి పునాది వేసింది. ఆమె భర్త జ్యోతిరావ్ పూలే ప్రోత్సాహంతో చదువు నేర్చుకున్నారు, ఆ తర్వాత బాలికల విద్య కోసం పోరాడారు.అని అన్నారు. అనంతరం ఎస్ ఎ రైటింగ్ విజేత విద్యార్థులకు మమెంటోలు అందజేయడం జరిగింది, అలాగే సీనియర్ ఉపాధ్యాయురాలు వనజాక్షి మేడం గారికి సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వ్యవసాయ శాఖ మంత్రి అచ్చంనాయుడిని కలిసిన డీఐజీ విక్రాంత్ పాటిల్కోడుమూరులో రైతులకు నష్టపరిహారం కార్యక్రమానికి హాజరుకానున్న మంత్రి కర్నూలు ప్రభుత్వ అతిథి గృహంలో మర్యాదపూర్వక భేటీ

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి**
**(రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**
కోడుమూరు నియోజకవర్గంలో ఉల్లి రైతులకు నష్టపరిహారం అందించే కార్యక్రమంలో పాల్గొనేందుకు కర్నూలు నగరంలోని ప్రభుత్వ అతిథి గృహానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చంనాయుడు ని డీఐజీ, కర్నూలు ఇన్చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఐజీ విక్రాంత్ పాటిల్ మంత్రి కి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ భేటీ సౌహార్దపూర్వక వాతావరణంలో జరిగింది.



## జాతీయ డ్రాగన్ బోట్ రేస్కు రాష్ట్ర జట్టు సిద్ధం

### భోపాల్లో జరిగే 14వ జాతీయ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారుల పాల్గొనడం

### కర్నూలులో స్పోర్ట్స్ కిట్ల పంపిణీ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**
ఇండియన్ కయాకింగ్ అండ్ కానోయింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుంచి 9 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్లో నిర్వహించనున్న 14వ జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ రేస్ పోటీలకు రాష్ట్ర జట్టు సిద్ధమైంది. ఈ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి సత్తా చాటాలని జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు రావు, జిల్లా ఒలింపిక్ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సునీల్ కుమార్ ఆకాంక్షించారు. శనివారం కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర జట్టుకు వారు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎస్డీఓ భూపతిరావు రావు మాట్లాడుతూ, జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులకు టీజీవీ సంస్థల తరపున రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆర్థిక ప్రోత్సాహం అందించారని తెలిపారు. రాష్ట్ర క్రీడాకారులు పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం జిల్లా ఒలింపిక్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పతకాలు సాధిస్తే కర్నూలు జిల్లా ఒలింపిక్ సంఘం తరపున సత్కారం నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఎ స్పోర్ట్స్ కోచ్ చంద్రశేఖర్ సహా ఇతర అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ సేవల్లో సిబ్బంది సిద్ధతకు మాక్ డ్రిల్ కీలకం

### కర్నూలు జీజీహెచ్ ఎమర్జెన్సీ విభాగంలో అవగాహన కార్యక్రమం




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఎమర్జెన్సీ విభాగంలో రోడ్డు ప్రమాదాలు మరియు ఇతర అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మాక్ డ్రిల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ & సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రమాద ఘటనలు జరిగిన వెంటనే వైద్య సిబ్బంది అనుసరించాల్సిన విధానాలు, ఎమర్జెన్సీ ట్రీఆజ్ పద్ధతి, ప్రాథమిక చికిత్స (ఫస్ట్ ఎయిడ్), అత్యవసర వైద్య సేవలు, రోగుల సురక్షిత తరలింపు (పేషెంట్ ట్రాన్స్ఫర్ ప్రోటోకాల్) వంటి అంశాలపై ప్రాక్టికల్ డెమోతో కూడిన శిక్షణను డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందికి అందించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన రోగులు వచ్చినపుడు వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, సమర్థవంతమైన కమ్యూనికేషన్ విధానాలు, అప్రమత్తత వంటి అంశాలపై సిబ్బందికి మార్గనిర్దేశం చేశామని చెప్పారు. అత్యవసర సేవల నాణ్యతను మెరుగుపరచడం, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సమిష్టిగా పనిచేయడం ద్వారా రోగుల ప్రాణాలను కాపాడటం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవల అందుబాటు కోసం ఇలాంటి మాక్ డ్రిల్ కార్యక్రమాలు ఎంతో అవసరమని డా. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. లక్ష్మీబాయి, డా. నాగేశ్వరరావు, ఆర్ఎంఓ డా. వెంకటరమణ, జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డా. జయరాం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివ బాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, ఎమర్జెన్సీ వైద్యులు డా. శారద, డా. సుబ్రహ్మణ్యం, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి తదితరులు పాల్గొన్నారు.




## సావిత్రిబాయి పూలే 195 జయంతిని ఘనంగా నిర్వహించిన రాయలసీమ మహిళ సంఘం రాయలసీమ శకుంతల

**కర్నూలు ప్రతినిధి, జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజు,కర్నూలు పట్టణంలో బీసీ భవన్ నందు మరియు బిర్లా గేట్ సర్కిల్ లోజాతీయ బీసీ సంఘం ల ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించడం జరిగింది. అశోక్ నగర్ లో గల పట్టణ నిరాశ్రయులయ వసతి గృహం0 నందు సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మహిళరాష్ట్రకార్యదర్శి,రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాయలసీమ శకుంతల మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3వ తేదీన మహారాష్ట్ర లో జన్మించింది సావిత్రిబాయిపూలే భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీ విద్య కొరకు పాటుపడిన మహనీయురాలు జ్యోతిరావు పూలే ఖుషి పట్ల ఏర్పడిన జ్వాల నే నిశ్శబ్ద విప్లవం,



సావిత్రిబాయి అని వారు అన్నారు. అంతేగాక సావిత్రిబాయిపూలే శూద్ర అతిశూద్ర బాల బాలికల విద్యకు సర్వం త్యాగం చేసిన మహనీయురాలు, స్త్రీలు బాల్య వివాహాలు మరియు సతీసహగమనం ఆ రోజుల్లో ఎక్కువగా ఉండేవి వాటిని రూపుమాపడానికి విద్య ఒక్కటే మార్గమని కొనియాడారు భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలిగా ఆమెను ప్రకటించడం జరిగింది 1852లో మహిళా సేవా మండల్ అనే మహిళా సంఘాన్ని సావిత్రిబాయి స్థాపించారని వారు తెలిపారు. మహిళా ఉద్యమ మహోన్నత స్త్రీ మూర్తి సావిత్రి బాయిపూలే అని వారు తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు సావిత్రిబాయి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ఈ శనివారం ఉపాధ్యాయుని దినోత్సవంగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ నిర్వహకురాలు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు, నాయకురాలు వివిధ కుల సంఘాల నాయకులు మహిళా సంఘాలు విద్యార్థి సంఘాలు నిరాశ్రయ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

### మహిళా విద్యకు మార్గదర్శకురాలు సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం -ఎస్.వి. మోహన్ రెడ్డి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**
దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా, మహిళల విద్య, సమాన హక్కుల కోసం జీవితాంతం పోరాడిన తొలి తరం ఉద్యమకారిణి, ప్రముఖ రచయిత్రి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని కర్నూలు జిల్లాలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు మరియు కర్నూల్ ఇంచార్జి ఎస్.వి. మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళా విద్యకు బాటలు వేసిన విప్లవ మూర్తి సావిత్రిబాయి పూలే అని, ఆమె చేసిన సేవలు భారత సామాజిక చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతాయని అన్నారు. మహిళల ఆత్మగౌరవం, సమానత్వం కోసం ఆమె చూపిన మార్గం నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే ఆశయాలను కర్నూలు జిల్లా ప్రజలు, ముఖ్యంగా యువతరం ముందుకు తీసుకెళ్లాలని, విద్య ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ నగర అధ్యక్షుడు బబ్లూ, కార్పొరేటర్ సత్యనారాయణ, భారతి, భవానీభాయ్, కమల, సీను, కటారికొండా సాయి భాష, కంటు, మధు, శివ తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలి

### - మధ్యంతర భృతి 30% ఐఆర్ ప్రకటించాలి

### పి ఆర్ టి యు జిల్లా క్యాలెండర్, డైరీ లను ఆవిష్కరించిన మండల విద్యాధికారి బాలాజీ నాయక్



**పాములపాడు జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:**-పాములపాడులోని, జిల్లా పరిషత్ హైస్కూల్ దగ్గర పి ఆర్ టి యు నంద్యాల జిల్లా క్యాలెండర్, డైరీ లను పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష ఆధ్వర్యంలో మండల విద్యాధికారి-1 బాలాజీ నాయక్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్.శ్రీధర్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష మాట్లాడుతూ పలు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయాలి. 30% మధ్యంతర భృతి ఐఆర్ ప్రకటించాలి. పెండింగ్ డిఎ లు ఇవ్వాలని కోరారు. 2003 డీఎస్సీ పాత పెన్షన్ అమలు వేగవంతం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిల సరెండర్ లీవ్ ఏపీజిఎల్ఐ క్లెయిమ్స్ తదితరాలు చెల్లించాలని కోరారు. సిపిఎస్ వారికి పాత డిఎ బకాయిలు చెల్లించాలి అని అన్నారు. అనంతరం పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్.చాంద్ బాష, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు డి.రవి, జిల్లా నాయకులు రమేష్ రెడ్డి, రామచంద్రయ్య, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.సాంబశివుడు, పి.హరినాథ్ బాబు, మండల నాయకులు రంజిత్ కుమార్, విజయ్, దాక్షాయిని భాయి, ఉపాధ్యాయులు హైమవతి, రాంప్రసాద్, జయలత, మనోరంజని, శివనాగ లక్ష్మీ లతో కలిసి ఎంఈఓ-1 బాలాజీ నాయక్ కు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛం, డైరీ చేతికి అందించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.



# 7 లక్షల నిధులతో ముదినేపల్లె లో రోడ్లకు శ్రీకారం

## ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్.





**ఓబులవారిపల్లి జనవరి 3 రిపబ్లిక్ న్యూస్.** ఏడు లక్షల రూపాయల నిధులతో ముదినేపల్లిలో సిమెంట్ రోడ్ల నిర్మాణంకు శనివారం శ్రీకారం చుట్టారు, ఓబులవారిపల్లి మండలం వదినేపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, మరియు ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద్ రెడ్డి సతీమణి ముక్క వరలక్ష్మి ఇద్దరు సిమెంట్ రోడ్ల నిర్మాణం కొరకు భూమి పూజ చేశారు, వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని తద్వారా పార్టీ బలోపేతం అవుతుందని అందుకోసం మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల భద్రత ఆర్థిక అభివృద్ధి సాధించాలంటే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు తోడ్పడతాయని ఆమె అన్నారు,అరవ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా సిమెంటు రోడ్ల నిర్మాణం ముదినేపల్లి లో ప్రారంభించడం జరిగిందని, గ్రామాలలో రోడ్లు విద్యుత్తు త్రాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించినప్పుడే రవాణా సౌకర్యం మెరుగవుతుందని గ్రామీణ ప్రాంత ప్రజలకు రైతులకు వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో జీవి పురం మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం నాయకుడు పనీంద్ర, ముదినేపల్లి వడ్డేపల్లి కి చెందిన చంద్ర, ముదినేపల్లి గ్రామ పెద్దలు నరసింహులు, ట్రాక్టర్ హరిబాబు కొప్పల జయరాం, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కుందన గుర్తి గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులు ప్రారంభం



**చిప్పగిరి, జనవరి, 3,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం కుందునుగుర్తి గ్రామంలో పంచాయతీ బిల్డింగ్ పనులు శనివారం నుండి ప్రారంభమయ్యాయి ,సర్పంచ్ మరియు మండల కన్వీనర్ పురుషోత్తం మాట్లాడుతూ 32 లక్షల రూపాయలతో పూజ నిర్వహించి పనులు ప్రారంభించామని, మన ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి వైకుంఠం శివప్రసాద్ ఆదేశాల మేరకే వాళ్ల ఆశీర్వాదంతో పనులు ప్రారంభించామని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో హెమంజినేయులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# మీ భూమి మీ హక్కు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్‌లో జిల్లా ముందుండాలి కలెక్టర్ డా. ఏ.సిరి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమమైన "మీ భూమి మీ హక్కు"ను జనవరి 9వ తేదీ లోపు విజయవంతంగా పూర్తిచేసి, ప్రజల్లో సానుకూల అభిప్రాయం కలిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి తహసీల్దార్లను ఆదేశించారు.శనివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీఓలు, తహసీల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు మొత్తం 94 వేల పట్టాదారు పాస్‌పుస్తకాలు అందగా, ఇప్పటివరకు 141 గ్రామాల్లో 16,885 పాస్‌పుస్తకాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన పంపిణీని వేగవంతం చేసి జిల్లాను పాజిటివ్ పబ్లిక్ పెర్సెప్షన్‌లో ముందంజలో నిలపాలని సూచించారు.పాస్‌పుస్తకాలలో ఇంటి పేరు, వ్యక్తి పేరు, సీరియల్ నంబర్, గ్రామం, ప్రాంతం, ఫోటో, భూమి విస్తీర్ణం వంటి వివరాల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా కచ్చితమైన పరిశీలన చేయాలని, ఈ విషయంలో వీఆర్వోల నుంచి సర్టిఫికెట్ తీసుకున్న తర్వాతనే ముద్రణ చేపట్టాలని ఆదేశించారు. కేవైసీ లో పొరపాట్లుంటే తహసీల్దార్లు సరిదిద్దుకునే అవకాశం ఉందని తెలిపారు.పాత పాస్‌బుక్‌ను తిరిగి తీసుకున్న తర్వాత మాత్రమే కొత్త పాస్‌పుస్తకం ఇవ్వాలని, పీజీఆర్ఎస్‌లో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను మూడు నెలల్లోగా పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. ఎలక్ట్రోరల్ మ్యాపింగ్ పనులు కూడా సమాంతరంగా కొనసాగించాలని సూచించారు. డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వోలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పనితీరును మెరుగుపరచాలని తెలిపారు.పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, ఈ కార్యక్రమాలు ఆర్డీఓల పర్యవేక్షణలో జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాను మరియు జాయింట్ కలెక్టర్ కూడా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పాస్‌పుస్తకాల తయారీలో కేవైసీ, పేరు, ఫోటో, విస్తీర్ణం తదితర అంశాల్లో అన్ని నియమాలు కచ్చితంగా పాటించాలని తహసీల్దార్లను ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటనారాయణమ్మ తాజా జీవోలు, సర్క్యులర్లపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఆదోని ఇన్‌చార్జ్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, కర్నూలు, పత్తికొండ ఆర్డీఓలు సందీప్ కుమార్, భరత్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, జిల్లా తహసీల్దార్లు పాల్గొన్నారు.

# గుత్తి కోట క్యాలెండరు ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్.




**గుత్తి డిసెంబర్ 03 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం లోని జిల్లా పరిషత్ కార్యాలయం లో గుత్తి కోట సంరక్షణ సమితి రూపొందించిన 2026 గుత్తి కోట అందాల ఫొటోలతో ఉన్న క్యాలెండరు ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోనే ప్రసిద్ధి చెందిన పురాతన గిరిదుర్గం జిల్లా వాసులందరు సందర్శించి చరిత్ర తెలుసుకోవాలని, దేశంలోనే శత్రు దుర్భేధ్య మైన కోట అని, దాదాపు 16 కిలోమీటర్ల ప్రహరీ కలిగి చూపరులను ఆకట్టుకొంటున్న కోటను ఇలా క్యాలెండరు లో పొందుపరచడాన్ని కలెక్టర్ సమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు విజయభాస్కర్, సంరక్షణ సమితి గౌరవ సలహాదారులు సీనియర్ సిటిజెన్స్ సూర్యనారాయణ రెడ్డి, గుత్తి కోట బాబా సాహెబ్, సంరక్షణ సమితి సాంస్కృతిక విభాగం చైర్మన్ సమితి సహాయ కార్యదర్శి వీరేష్, సోషల్ మీడియా కన్వినర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# బనవాసి లో కి షోర్ బాలికలకు అవగాహన సదస్సు



**ఎమ్మిగనూరు, జనవరి, 3,(రిపబ్లిక్ న్యూస్) :**మండల పరిధిలో బనవాసి గ్రామంలో ఎస్సీ కాలనిలో కిషోర్ బాలికలతో ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కే నీలమ్మ మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లిళ్లు చేయకూడదని కిషోర్ బాలికలు కూడా అవగాహన కల్పించారు వయసులోనే పెళ్లిళ్లు చేస్తే అంగన్వాడి టీచర్లకు సూపర్వైజర్ దృష్టికి తెస్తే శాఖపరమైన చర్యలు తప్పవని వారు తెలియజేశారు చిన్న వయసులో పెళ్లిళ్లు చేస్తే వారు ఎదుగుదల కోల్పోతారన్నారు కిషోర్ బాలికల తల్లిదండ్రులకు కూడా ప్రతిజ్ఞ చేయించారు బాల్య వివాహాలు చేస్తే టోల్ ఫ్రీ నెంబర్ల కు ఫోన్ చేయండి 181 112 100 కు కాల్ చేస్తే అధికారులు మీ గ్రామానికి వచ్చి ఆపి ప్రయత్నం చేస్తారు ఐ సి డి సి సూపర్వైజర్ కే నీలమ్మ తెలియజేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కే నీలమ్మ దేవి బెట్ట అంగన్వాడి కార్యకర్త సునీత మరియు నక్కల మిట్ట అంగన్వాడి టీచర్ పద్మ ప్రభావతి అంగన్వాడి ఆయా జె సునీత కిషోర్ బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# బాలికల,మహిళల విద్యా విప్లవ జ్యోతి సావిత్రిబాయి పూలే

## -ప్రజాసంఘాల నాయకులు



**పాములపాడు జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-** సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా పాములపాడులోని, సేవా భారతి(వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న ఆధ్వర్యంలో బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, బీసీ సంఘం నాయకుడు జి.సాయి కృష్ణ, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, సేవా భారతి యూత్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి, సోషల్ మీడియా ప్రతినిధులు డక్కా.శ్రీకాంత్, జి.ప్రవీణ్, ప్రజా సంఘాల నాయకులు నాగంపల్లె వెంకటరెడ్డి, మేకల.సుధాకర్, రాజేష్, తదితర నాయకులతో కలిసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా అర్పించారు. సావిత్రి బాయి పూలే అమర్ రహే భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో ఘనమైన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, బీసీ ఐక్య సంఘం అధ్యక్షుడు గట్టు.శంకర్ గౌడ్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.రామకృష్ణుడు, బీసీ సంఘం నాయకుడు జీ.సాయి కృష్ణ, సేవా భారతి( వై ఆర్ డి ఎస్) అధ్యక్షుడు- ఎస్.షర్ఫుద్దీన్ అలి, తదితర ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక చరిత్ర వ్యక్తిగా మాత్రమే కాకుండా వృత్తి నిబద్ధతకు మరియు సామాజిక బాధ్యత ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచిన విధానాన్ని మహిళా ఉపాధ్యాయులు స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తీర్చిదిద్దుతూ సామాజిక బాధ్యతలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని శ్రద్ధగా చదివి లక్ష్యం ను ఆత్మవిశ్వాసమును ధైర్యమును స్ఫూర్తిగా తీసుకొని సమాజసేవలో రాణించాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే గారు స్త్రీ విద్య కోసం మహిళా హక్కుల కోసం దళితుల కోసం, శూద్రుల కోసం, వెనకబడిన వర్గాల కోసం భర్త మహాత్మా జ్యోతిరావు పూలే తో చేసిన కృషి సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. సావిత్రిబాయి పూలే గారు భారతీయ సంఘసంస్కర్తగా ఉపాధ్యాయునిగా రచయిత్రగా మహిళా ఉపాధ్యాయులకు సమాజానికి మార్గదర్శకం కుల వ్యవస్థకు పితృస్వామానికి వ్యతిరేకంగా పోరాటం చేయటంలో బాధ్యతగా భావించి దంపతులైన సావిత్రిబాయి పూలే గారు మహాత్మ జ్యోతిరావు పూలే అనగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసి, చరిత్రకే స్ఫూర్తిదాతలుగా నిలిచారు విద్య శక్తివంతమైన సాధనమని బాలికల విద్య కోసం సమాజంలో వ్యతిరేకత ఉన్న, అవమానాలు ఎదురైనా ధైర్యంగా ఆడపిల్లలు చదవాలని 1848 సంవత్సరంలో పూణేలో పాఠశాలను స్థాపించి మరల ఇంకా 50 పాఠశాలలో స్థాపించారన్నారు. 1873లో సత్యశోధక్ సమాజ్ సంఘాన్ని స్థాపించి మహిళా హక్కుల కోసం పోరాటం పోరాటం చేసి, మహిళా సాధికారతకు మార్గదర్శిగా నిలిచారన్నారు. 1897లో మహారాష్ట్రలో ప్లేగు వ్యాధి వ్యాపించినప్పుడు ప్లేగు వ్యాధి రోగులకు సేవలు చేసి ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి అని అన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య ద్వారానే సాధ్యమవుతుందని మహిళలు అన్ని రంగాలలో రాణించి సామాజిక సేవలో మార్గదర్శకంగా నిలవాలని కోరారు.

# అవకతవకలకు పాల్పడితే ఇంటికే..

## కమిషనర్ విశ్వనాథ్ హెచ్చరిక -పారిశుద్ధ్యంలో అలసత్వం సహించం

### 3, 5వ శానిటేషన్ డివిజన్లలో ఆకస్మిక తనిఖీలుపలు అక్రమాల గుర్తింపు.. -సిబ్బందిపై చర్యలకు ఆదేశం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)** కర్నూలు నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి అవకతవకలు చోటుచేసుకున్నా సంబంధిత ఉద్యోగులు ఇంటికే వెళ్లాల్సి వస్తుందని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. శుభ్రత విషయంలో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆయన స్పష్టం చేశారు.శనివారం తెల్లవారుజామున కమిషనర్ 3, 5 వ శానిటేషన్ డివిజన్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పారిశుద్ధ్య పనుల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పలు అవకతవకలు వెలుగులోకి రావడంతో కమిషనర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.గత డిసెంబర్ నెల హాజరు పట్టికల్లో వరుసగా 15 రోజుల పాటు హాజరుగైర్హాజరు నమోదు చేయకుండా కేవలం చుక్కలు మాత్రమే పెట్టడంపై మండిపడ్డారు. అనారోగ్య కారణాలతో విధులకు రాని కార్మికుల స్థానంలో ఇతరులను నియమించడంలో సరైన పర్యవేక్షణ లేకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "మద్యం సేవించే అలవాటు ఉన్నవారికీ బదులు అవకాశం ఇస్తారా?" అంటూ అధికారులను ప్రశ్నించారు.మౌర్యఇన్ సమీపంలోని మహమ్మదీయ వక్ఫ్ బోర్డు కాంప్లెక్స్ వద్ద ప్రధాన రహదారి వెంట నెలల తరబడి చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీ కాలువ పూర్తిగా పూడికతో నిండిపోవడంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంబంధిత షాపుల నిర్వాహకులకు శుభ్రతపై హెచ్చరికలు జారీ చేయడంలో శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యం వహించడాన్ని అసహనం వ్యక్తం చేస్తూ, ఇద్దరు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు శానిటేషన్ కార్యదర్శులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఉదయం 05:45 గంటలలోపు ఎఫ్ఆర్ఎస్ పూర్తి చేసి విధుల్లోకి వెళ్లాలని ఆదేశాలున్నా, 07:30 వరకు వాహనాలు రహదారులపైకి రాకపోవడంపై కమిషనర్ తీవ్రంగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగరాన్ని శుభ్రంగా ఉంచడమే తన లక్ష్యమని, కర్నూలులో ఉన్నంతకాలం అవకతవకలు, అక్రమాలకు తావివ్వబోమని స్పష్టం చేశారు. పారిశుద్ధ్య పనుల్లో దీర్ఘకాలిక సమస్యలు ఉంటే ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని సూచించారు.అదేవిధంగా కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజారోగ్య అధికారి డా. నాగ ప్రసాద్ 2వ డివిజన్‌లో హాజరు పట్టికలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో కార్యదర్శి నాగరాజు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు ఎం. శ్రీనివాసులు, నాగేశ్వరరావు, టిపిఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ

**మంత్రాలయం, జనవరి, 3(,రిపబ్లిక్ న్యూస్):**మంత్రాలయం మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవో నూర్జహాన్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ చేశారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కూలీల పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఆన్లైన్లో సరిగా నమోదు చేయకపోతే కూలీలు నష్టపోతారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ఆర్పి జేయస్ రాజు, పంచాయతీ ఏఈ మల్లయ్య, డిప్యూటీ ఎంపీడీవో రామాంజనేయులు, ఏపీవో భక్తవత్సలం, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు ఉన్నారు.




# మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను పూర్తి చేసి తీరతాం

## ఇది రైతులకు ఎంతో ఉపయోగకరం -మెటీరియల్ నాణ్యతలో ఎలాంటి రాజీపడేది లేదు

## -రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్టాక్ గోడౌన్ ను పరిశీలించిన మంత్రి పయ్యావుల





**అనంతపురం వ్యవసాయం, జనవరి 03,(రిపబ్లిక్ న్యూస్):** మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, సి ఎల్ డి ఐ ) రైతులకు ఎంతో ఉపయోగకరమని, దీనిని ఖచ్చితంగా పూర్తి చేసి తీరతామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గంలోని ఉరవకొండ, కూడేరు, బెలుగుప్ప మండలాలకు బిందు సేద్యం ద్వారా 50 వేల ఎకరాలకు సాగునీటిని అందించేందుకోసం హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పేజ్-2లో భాగంగా 890.60 కోట్ల రూపాయలతో 2014-19 మధ్య రూపొందించిన మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కమ్యూనిటీ లిఫ్ట్ కమ్ డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, సి ఎల్ డి ఐ ) పనులను గత ప్రభుత్వంలో నిలిపివేయగా.. ఆ పనులను పునః ప్రారంభించేందుకోసం ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామం వద్దనున్న నెటాఫిం స్టాక్ గోడౌన్ ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్ని ఎకరాల్లో ఈ స్టాక్ గోడౌన్ ఉంది, ఎంత మెటీరియల్ ఉంది, ఏ రకమైన మెటీరియల్ ఉంది, తదితర వివరాలను మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏడున్నర ఎకరాల్లో స్టాక్ గోడౌన్ ఉందని, మెటీరియల్ గురించి, ఇతర వివరాలను మ్యాప్ ద్వారా అధికారులు వివరించారు. పివిసి పైపులు, ఇతర మెటీరియల్ కు సంబంధించి టెస్టింగ్ కి పంపించడం జరిగిందన్నారు. మెటీరియల్ నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దుఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ మెగా డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను గత ప్రభుత్వం మధ్యలోనే ఆపివేయడం చాలా దుర్మార్గమైనదన్నారు. 2014 - 19 కాలంలో తమ ప్రభుత్వం మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టును అమలు చేసి ఉంటే లక్షలాది మంది రైతులు బాగుపడే వారన్నారు. ఈ ప్రాజెక్టు అమలు చేయడం ద్వారా జీవితకాలం బాగుండాలని, మెటీరియల్ నాణ్యతలో ఎలాంటి రాజీ పడవద్దని అధికారులకు సూచించారు. మెటీరియల్ నాణ్యత పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వ ల్యాబ్ కు పంపించడం జరిగిందని, క్వాలిటీ అప్రూవల్ లేకుండా ఏవి వాడవద్దన్నారు. అద్భుతమైన టెక్నాలజీతో ఈ ప్రాజెక్టు కింద మెటీరియల్ సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టును ఖచ్చితంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అంతకుముందు హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ లో 203వ కిలోమీటర్ వద్ద అమిద్యాల లిఫ్ట్ ఇరిగేషన్ ఆఫ్ టేక్ పాయింట్ ను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ సీఈ నాగరాజ, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజా స్వరూప్ కుమార్, ప్రాజెక్ట్ డిఈఈ వెంకటరమణ, ఏఈఈ నాగభూషణం, మధుకర్, నరేష్, ప్రాజెక్ట్ మేనేజర్ శ్యామ్ రెడ్డి, అగ్రనమిస్టు రమణారెడ్డి, మెగా ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, కో ఆర్డినేటర్ స్వరూప్, తదితరులు పాల్గొన్నారు.

# ఈసిహెచ్ఎస్ పాలిక్లినిక్ భవనం ప్రారంభం

## ప్రారంభించిన టాసా జనరల్ ఆఫీసర్ కమాండింగ్






**అనంతపురం ప్రతినిధి, జనవరి 03,(రిపబ్లిక్ న్యూస్):** దేశ రక్షణలో పనిచేసిన మాజీ సైనికుల, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణలో భాగంగా పాలి క్లినిక్ ను ప్రారంభించారు. నగరంలోని హెచ్ ఎల్ సి కాలనీ వి కే భవన్ ప్రక్కన మాజీ సైనికుల కాంట్రి బ్యూటరీ స్కీం నూతన మాజీ సైనికుల సహకార ఆరోగ్య పథకం (ఈ సి హెచ్ ఎస్) పాలిక్లినిక్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రాంతంలోని మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల వైద్య మౌలిక సదుపాయాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఈ కేంద్రాన్ని తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియా (టాసా) జనరల్ ఆఫీసర్ కమాండింగ్ మేజర్ జనరల్ అజయ్ మిశ్రా శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పౌర పరిపాలన ప్రతినిధులు, వివిధ సైనిక సంస్థల సిబ్బంది పెద్ద




సంఖ్యలో మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు. పౌర అధికారులు, సాయుధ దళాల సంయుక్త చొరవతో ఏర్పాటు చేసిన ఈ నూతన ఈసిహెచ్ఎస్ పాలిక్లినిక్, మాజీ సైనికులకు మెరుగైన నాణ్యతతో కూడిన, సులభంగా అందుబాటులో ఉండే వైద్య సేవలను అందించనున్నారు. అందులో భాగంగా ప్రత్యేక చికిత్సా విభాగాలు, ఆధునిక రోగ నిర్ధారణ కేంద్రాలు, మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా రూపొందించిన పునరావాస కార్యక్రమాలతో సహా అధునాతన వైద్య సంరక్షణను అందిస్తుందన్నారు. అనంతపురం, చుట్టుపక్కల ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ సేవల లభ్యతను, ప్రమాణాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని తెలిపారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం

## కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, రామస్వరూపారెడ్డి లకు నివాళులర్పించిన కార్మిక సంఘాల సమాఖ్య నాయకులు

## ఉద్యమాల ప్రతిఘటన ద్వారానే సమస్యలు పరిష్కారం -ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్

**అనంతపురం ప్రతినిధి, జనవరి 03, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి ల వర్ధంతి లను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కామ్రేడ్ రామకృష్ణారెడ్డి, కామ్రేడ్ రామస్వరూపరెడ్డి అమరత్వం వర్ధిల్లాలి, అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం, నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా ఐఎఫ్టియు నగర కమిటీ అధ్యక్షులు దావిద్ వహించినారు. ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్, అధ్యక్షుడు ఏసురత్నం, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ఉపేంద్ర , జిల్లా సహాయ కార్యదర్శి ప్రకాష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, ప్రజా కళా మండలి రాయలసీమ కార్యదర్శి చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనంతపురం కార్యదర్శి లోకేష్ మాట్లాడుతూ కామ్రేడ్ రామకృష్ణారెడ్డిని 2013 జనవరి 1 న మిస్సమ్మ కాలనీ స్థలాల భూములను కబ్జా చేయాలని ప్రయత్నించిన అప్పటి కాంగ్రెస్ రాజకీయ గుండాల చేత అత్యంత అమానుషంగా హత్య చేయబడినారన్నారు. విప్లవ ఉద్యమాన్ని అన్ని వర్గాల ప్రజల్లోనికి తీసుకెళ్లారు ఐఎఫ్టియు జిల్లా నాయకులు కామ్రేడ్ రామ్ స్వరూపరెడ్డిని 2017 డిసెంబర్ 23న విచ్చిన్నకర శక్తులు రౌడీలు అత్యంత కిరాతకంగా హత్య చేయడం జరిగినది. ఒకే కుటుంబానికి చెందిన తండ్రి




కుమారుడిని విప్లవ ఉద్యమంలో కొనసాగుతూ ఉండంగానే హత్యలకు గురికావడం అత్యంత బాధాకరమైనదన్నారు. ఇప్పటికి పార్టీ కార్యకర్తలు, కార్మికులు, వివిధ కాలనీ ప్రజలు జీర్ణించుకోకుండా ఉన్నారన్నారు జిల్లాలో విప్లవ ఉద్యమాన్ని అన్ని వర్గాల ప్రజల్లోనికి తీసుకువెళ్లడంలో కామ్రేడ్ రామకృష్ణారెడ్డి ముందు భాగాన నిలిచినారని గుర్తు చేశారు. నగరంలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నాగిరెడ్డి కాలనీ, జనశక్తి నగర్, భగత్ సింగ్ కాలనీ, రామయ్య కాలనీ, ఎల్బీనగర్, కళావతమ్మ కాలనీ దాదాపుగా 20 కాలనీలను ఏర్పాటు చేయడం జరిగినది. అంతేకాక సోమిందేపల్లి ప్రాంతంలో శోత్రియం భూములను ఆక్రమించి వందలాదిమంది వ్యవసాయ కూలీలకు పంచడం జరిగినది. మున్సిపల్ కార్మికులకు బైపాస్ హమాలీ కార్మికులకు గుత్తి రోడ్డు హమాలీ కార్మికులకు సత్యసాయి నీటి సరఫరా కార్మికుల కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి వారికి రావలసిన వేతనాలను బెన్ఫిట్స్ ని ఇప్పించడంలో కీలకంగా వ్యవహరించినారు. ఈయన మరణం అనంతపురం జిల్లా విప్ల ఉద్యమానికి తీవ్ర లోటన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో 2026 మార్చి కి మావోయిస్టు ఉద్యమాన్ని అంతం చేస్తామని దండకారణ్యం ప్రాంతంలో మావోయిస్టు నాయకులను కార్యకర్తలను ఆదివాసులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో హత్యలు చేయడం జరుగుతున్నది. ఆదివాసులు నివసిస్తున్న దండకారణ్యం ప్రాంతంలో లక్షల కోట్ల రూపాయలు విలువగల సహజ నిక్షేపాలను ఆదాని, అంబానీ, జిందాల్ మిట్టల్ బహుళ జాతి కంపెనీలకు అప్పజెప్పడం కోసమే విప్లవ ఉద్యమాన్ని అణిచి వేయడం కోసం ఐదు లక్షల పారా మిలిటరీ దళాలను ఉపయోగించడం జరుగుతున్నది. భారత రాజ్యాంగానికి విరుద్ధంగా మోడీ ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతున్నది. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదికి వచ్చి తమ నిరసన తెలిపారన్నారు. ఐఎఫ్టియు నగర ఉపాధ్యక్షులు నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్ సూరి గుత్తి రోడ్డు హమాలి యూనియన్ నాయకులు రామకృష్ణారెడ్డి నాయుడు , బళ్లారి బైపాస్ హమాలి యూనియన్ నాయకులు రామిరెడ్డి లింగమయ్య బాలు, గార్లదిన్నె మండల నాయకులు అరుణోదయ కళాకారుడు ముత్యాలు, కూడేరు మండల నాయకులు రాజేష్, జనశక్తి నగర్ మాబు, రామి రెడ్డి కాలనీ, భగత్ సింగ్ కాలనీ ప్రజలు ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రాందాస్ నారాయణ మహేష్ ఈశ్వరయ్య లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కుసం రాజమౌళి మోడల్ సర్పంచ్ మోడల్ గ్రామ పంచాయతీ, గంగాదేవ్‌పల్లి



**కర్నూల్ ప్రతినిధి, జనవరి 3, ( రిపబ్లిక్ న్యూస్)** గీసుగొండ మండలం, వరంగల్ జిల్లా, తెలంగాణగ్రామీణాభివృద్ధి మరియు ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ నాయకుడు శ్రీ కుసం రాజమౌళి. గీసుగొండ మండలంలోని గంగాదేవ్‌పల్లి గ్రామ పంచాయతీకి ఆయన నాలుగు పర్యాయాలు సర్పంచ్‌గా ఎన్నికై, ఆ గ్రామాన్ని దేశానికే ఆదర్శంగా నిలిచే మోడల్ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దారు. సుస్థిర అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో అమలు చేసిన పథకాల ఫలితంగా గంగాదేవ్‌పల్లి గ్రామం జాతీయ స్థాయితో పాటు అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందింది. ఈ గ్రామ అభివృద్ధిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు సుమారు 90 దేశాల ప్రతినిధులు గంగాదేవ్‌పల్లిని సందర్శించడం ఆయన నాయకత్వానికి నిదర్శనం. భారత రాజ్యాంగ ఆత్మకు అనుగుణంగా 'గ్రామ్ స్వరాజ్యం' సాధనకు గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులను ప్రేరేపించడంలో శ్రీ రాజమౌళి గారు కీలక పాత్ర పోషించారు. గ్రామ సాధికారత, వికేంద్రీకృత పాలన, బలమైన స్థానిక స్వయంపాలన వ్యవస్థలే దేశ అభివృద్ధికి పునాదులని ఆయన దృఢంగా నమ్ముతారు. ప్రస్తుతం ఆయన జస్టిస్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా జేవీ× ఆధ్వర్యంలో ప్రారంభమైన చాలెంజ్119" ప్రాజెక్టుతో సక్రియంగా అనుసంధానమై ఉన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 2030 నాటికి తెలంగాణ రాష్ట్రంలో 119 గ్రామ పంచాయతీలను మోడల్ గ్రామ పంచాయతీలుగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకొని, గ్రామ నాయకత్వానికి మార్గనిర్దేశం చేస్తూ, సమగ్ర గ్రామాభివృద్ధి దిశగా నిరంతరం కృషి చేస్తున్నారు. అదేవిధంగా, తన విశాల అనుభవం, దూరదృష్టి, మార్గనిర్దేశంతో మన కార్యక్రమాలను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దేందుకు సలహా మండలి సభ్యునిగా ఆయన సహకారం అందించనున్నారు. ఇది మన కార్యకలాపాలకు కొత్త దిశను, బలాన్ని అందించనుంది. మీ ..మల్లికార్జున్ ఎకనామిస్ట్, జేవీ× నేషనల్ వర్కింగ్ గ్రూప్ ఆర్గనైజర్ మరియు గ్రా=.విద్యను అందించండి, సాధికారత కల్పించండి, ప్రోత్సహించండి మరియు నిమగ్నం చేయండి. మనసా వాచా కర్మణా

# స్వచ్ఛ సంక్రాంతితో స్వచ్ఛ కర్నూలు లక్ష్యం

## జనవరి 1 నుంచి 10 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ - జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)** స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం ద్వారా కర్నూలు జిల్లాను పూర్తిగా స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. జనవరి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను నిర్వహించాలని సూచించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లాలోని 8 మేజర్ పంచాయతీలకు కేటాయించిన 8 ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలను పంపిణీ చేశారు. కోసిగి, కౌతాలం, హోలగుంద, ఓర్వకల్లు, ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, కోడుమూరు పంచాయతీలకు ఆటోలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, లైసెన్సులను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా చెత్త దిబ్బలను పూర్తిగా తొలగించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను ట్రాక్టర్ల ద్వారా తరలించడం, డ్రైన్ల శుభ్రత, ప్రధాన రహదారుల వెంట డోజర్లు, జేసీబీలతో చెత్త తొలగింపు చేపట్టాలని ఆదేశించారు. అలాగే మురుగు నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుని, బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఆయిల్ బాల్స్ వినియోగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ భాస్కర్ మాట్లాడుతూ, ప్రస్తుతం వచ్చిన 8 ఎలక్ట్రికల్ శానిటేషన్ ఆటోలతో పాటు మరిన్ని 30 ఆటోలు జిల్లాకు రానున్నట్లు తెలిపారు. కర్నూలు జిల్లాలోని 484 గ్రామ పంచాయతీల్లో 428 చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు ఇప్పటికే నిర్మించబడగా, మిగిలిన 56 కేంద్రాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని వివరించారు. ఇంటింటి నుంచి వ్యర్థాల సేకరణకు క్లాప్ మిత్రలు, షెడ్ మిత్రలు, పంచాయతీ శానిటేషన్ వర్కర్లు, ట్రైసైకిల్స్, పుష్‌కార్ట్స్, ట్రాక్టర్ల సహకారంతో జిల్లా మొత్తాన్ని స్వచ్ఛ జిల్లాగా మార్చేందుకు నిరంతర చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# క్రీడలలో రాణిస్తూ మన గ్రామానికి మంచి పేరు తీసుకురండి

## బిజెపి నాయకులు గురురాజు దేశాయ్





**ఎమ్మిగనూరు, జనవరి, 3,(రిపబ్లిక్ న్యూస్):** క్రిస్మస్ పండుగ సందర్భంగా ఎమ్మిగనూరు అసెంబ్లి నందవరం మండలకేంద్రం ఎస్ కాలనీ లో నిర్వహించిన జిల్ల స్థాయి క్రికెట్ టవర్నమెంట్ ఫైనల్లో గెలిచిన ఎంఏ 11 జట్టు సారథి అస్లాం తన టీమ్ తో దేశాయ్ నెట్వర్క్ మరియు బిజెపి నేత గురురాజ్ దేశాయ్ తొ గెలిచిన కప్ తో సంబరాలు చేసుకొన్నారు. ఈ సందర్భంగా గురురాజ్ దేశాయ్ గారు మాట్లాడుచూ ఇలాగే మంచిగా క్రీడలలో రాణించి బవిష్యత్తులో కూడ మన గ్రామము యొక్క పేరును నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎల్సి కాలవ చైర్మన్ రామన్న గౌడు, బిజెపి నాయకులు కె శివ, మైనారిటి నాయకులు, అబ్దుల్, గని, కోటమీద చాకలి హనుమన్న, తలమారి నాగరాజు, సోషల్ మీడియ కన్వినర్ దండు వీరేశ, వైస్ కెప్టెన్ ఉబాలి షేక్షవలి, ఫిలిడర్స్ ఫయాజ్, అమిర్, నసీర్, సికిందర్, ఆలీ, మోదీన్, మొహమ్మద్, మాలిక్, మహబూబ్ పాల్గొన్నారు.

# భూపతిపూర్లో స్మశాన వాటిక వెళ్లే రోడ్డు మార్గంలో పిచ్చి మొక్కలు తొలగించిన....

## గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ గ్రామ పాలకవర్గం



**రాయికల్ పట్టణం జనవరి 03( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో స్మశాన వాటిక వెళ్లే మార్గంలో కంగాపర్కాలు పిచ్చిముక్కల వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవడంతో తొలిగింపు కార్యక్రమం గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ చేపట్టారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ నాయకత్వంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రహదారి వెంబడి పిచ్చి చెట్టు స్మశాన వాటిక రోడ్డు స్మశానవాటికల పేరుకుపోయిన మొక్కలను పూర్తిగా తొలగించారు గ్రామ అభివృద్ధికి పాలకవర్గంతో కలిసి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని సర్పంచ్ గుర్రం భావన మహేందర్ గౌడ్ తెలిపారు అలాగే రోడ్ల వెంబట పిచ్చి చెట్లు ఉన్న వాటిని కూడా తీసేశారు గ్రామంలో ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని గ్రామ సర్పంచ్ గుర్ర భావన మహేంద్ర గౌడ్ అన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్.





**ఓబులవారిపల్లి జనవరి 3 రిపబ్లిక్ న్యూస్.** ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రైల్వే కోడూరు మండలం అనంతరాజుపేట గ్రామంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, రైల్వేకోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద్ రెడ్డి సతీమణి వరలక్ష్మి, అనంతరాజుపేట గ్రామంలోని గువ్వల లావణ్యకి 50 వేల 450 చెక్కును వారి స్వగృహం నందు పంపిణీ చేశారు, అదే గ్రామానికి చెందిన అరిగెల రాజేష్ కి 38వేల 395 రూపాయల చెక్కును, కోడూరు పట్టణం గాంధీనగర్ కు చెందిన పుల్లంపేట మనస్విని తరఫున యమగోల శిరీష్ కి 35 వేల రూపాయల చెక్కిని, బుడుగుంట పల్లికి చెందిన మాతం శివయ్యకి 52,550 చెక్కును, కోడూరు అంబేద్కర్ నగర్ కు చెందిన ఎస్విత తరపున పులివెందుల రాజేశ్వరి కి 20 వేల రూపాయలు, అదే అంబేద్కర్ నగర్ కు చెందిన పల్లం ఝాన్సీ కి లక్ష 395 రూపాయల చెక్కును, అనంతపూర్ కి చెందిన పెద్ద పాపూరి చెంచు రెడ్డి గారి నరసింహారెడ్డికి 30 వేల 370 రూపాయలు, రైల్వే కోడూరు బాలాజీ నగర్ కు చెందిన కి 24 వేల రూపాయలు షేక్ మౌలానా కి 41 వేల ఎనిమిది వందల అరవై తొమ్మిది రూపాయలు దాసరి సుబ్బమ్మ కి నాలుగు లక్షల ఎనిమిది వందల ఏడు రూపాయలు సయ్యద్ షాహిద్ కి 35 541 రూపాయలు, కోడూరు పట్టణానికి చెందిన మాతంపల్లి శేఖర్ కి 37114 రూపాయలు, మాదితం వెంకట లక్ష్మమ్మకు 31 వేల పంతొమ్మిది రూపాయలు, అట్లూరు పంచాయతీ తంబలగొండి కొండరిపల్లి ఆఫీస్ కి 50 వేల 700 రూపాయలు, విపిఆర్ కండ్రిగ కోడూరు మండలం వి పి ఆర్ కండ్రిక కి చెందిన కంచర్ల పుష్పకి 51 వేల 474 రూపాయలు, కోడూరు పట్టణానికి చెందిన కాళహస్తి నరేష్ కి 30 వేల రూపాయలు, కస్తూరి లక్ష్మీదేవి కి 66,717 రూపాయలు, కోడూరు మండలం రెడ్డివారి పల్లి గ్రామానికి చెందిన సవరం మధుకి 31, 500 రూపాయలు, కోడూరు కు చెందిన మద్దెన జైపాల్ కి 34657 రూపాయలు, రెడ్డివారి పల్లి పంచాయతీకి చెందిన గుండాలపల్లి హనుమంతు ఆకాష్ కి 50 వేల 13 రూపాయలు, కోడూరు ఓబనపల్లి పంచాయతీకి చెందిన శ్రేయాన్స్ చౌదరి తరఫున చావన కీర్తి కి 108 916 రూపాయల చెక్కును, అదే గ్రామానికి చెందిన బొంగటవల లోకేశ్వర్ కి 40 వేల 4 66 రూపాయల చెక్కును, అరుంధతి వాడకు చెందిన నగిరిపాటి నారాయణ కి 33,158 రూపాయల చెక్కును, కూకట్ల యమునికి 66,570 రూపాయల చెక్కును ఆయా గ్రామాలలోని వారి స్వగృహాలకు వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగినది అనంతరం వరలక్ష్మీ మాట్లాడుతూ తీవ్ర అనారోగ్య



సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లభించే నిధులు వారికి సహాయంగా అందజేయడం జరిగినది లబ్ధిదారులు ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆరవ శ్రీధర్ మాట్లాడుతూ ఆపత్కాల పరిస్థితులలో ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రిలో చూపించుకోలేక అసౌకర్యానికి గురవుతున్న సమయంలో కూటమి ప్రభుత్వం వారికి అండగా ఈ సహాయం అందివుడు జరుగుతున్నదని నిరుపేద ప్రజలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందుతున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి తోడుగా ఉండాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు కూటమి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగినది

# టిడిపి నేత శ్రీకాంత్ సిఐ పై దురుసు ప్రవర్తన

## -కూటమి అండతోనే పోలీసులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు

**అనంతపురం క్రైమ్, జనవరి 03, (రిపబ్లిక్ న్యూస్):**



పోలీసులపై రెచ్చగొట్టే మాటలు మాట్లాడిన మైసూర్ రెడ్డి పై తగిన చర్యలు తీసుకోవాలి. కూటమి ప్రభుత్వం ఆండతో పోలీసులపై దౌర్జన్యాలకు, బెదిరింపులకు పాల్పడుతున్న టిడిపి బలుపు నాయకులపై జిల్లా ఎస్పీ తర్వాత చూపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుని భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా ఎస్పీపై ఉంది. అందులో భాగంగా శనివారం కడప ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి అనుచరుడు కడప పార్లమెంట్ టిడిపి కార్యదర్శి బొజ్జ మైసూర్ రెడ్డి అనంతపురం టూ టౌన్ సీఐ శ్రీకాంత్ పై దురుసుగా ప్రవర్తించాడు. జడ్పీ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అందులో రాంగోపాల్ రెడ్డి అనుచరుడు మైసూరా రెడ్డి జెడ్పి సీఈవో చాంబర్ ముందు కూర్చున్నాడు. ఈ సర్వసభ్య సమావేశం జరుగుతున్నందున ఇక్కడ ఎవరూ కూర్చోరాదని బయటికి వెళ్ళిపోవాలని టూ టౌన్ శ్రీకాంత్ తెలిపారు. లేచి వెళ్లిపోవాలి అని అన్నందుకు సీఐ శ్రీకాంత్ పై మైసూరారెడ్డి ఎందుకు వెళ్ళిపోవాలి నాది పులివెందుల అని ఎదురు తిరిగి ప్రశ్నించాడు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెళ్లిపోవాలని ఇక్కడ బందోబస్తులో విధులు నిర్వహిస్తున్నానని తెలుపగా నువ్వు ఎవరు ఇక్కడ ఎందుకు కూర్చున్నావు అని ప్రశ్నించగా.. నేను కామన్ మ్యాన్ ఎందుకు వెళ్లిపోవాలి నువ్వు వెళ్లిపొమ్మంటే వెళ్లాలా అని మైసూరా రెడ్డి ఎదురు తిరగడంతో నువ్వు ఎవరు ఇక్కడ ఉండడానికి వెళ్లిపోవాల్సిందేనని సీఐ శ్రీకాంత్ పట్టుబట్టాడు. దీంతో కొద్దిసేపు సీఐ శ్రీకాంత్ మైసూరా రెడ్డి మధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది. అక్కడినుంచి మైసూరా రెడ్డిని పోలీసులు బయట గెంటేశారు. అంతలోపలే ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి రాగానే సీఐ శ్రీకాంత్ పై ... ఏయ్... ఏయ్ అంటూ గట్టిగా మరిచాడు. సీఐ వెంట ఉన్న కానిస్టేబుల్ సీఐనే ఏయ్ అని గట్టిగా అరుస్తున్నావ్ ... పోలీసులు అంటే అంత చులకన అని, కానిస్టేబుల్ గట్టిగా అరవడంతో అక్కడినుంచి వెళ్ళిపోయాడు. తిరిగి మైసూరారెడ్డిని రామ్ గోపాల్ రెడ్డి సర్వసభ్య సమావేశం మందిరంలోకి తీసుకువెళ్లాడు.

# ఆలయ పునర్నిర్మాణానికి భారీగా విరాళాలు

**26 లక్షలు ఎమ్మెల్యే దగ్గుపాటి ద్వారా అందజేసిన దాతలు**

**ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నిధులు ఇచ్చింది**

**దాతలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి**



**అనంతపురం సాంస్కృతికం, జనవరి 03, (రిపబ్లిక్ న్యూస్):**నగరంలోని మొదటి రోడ్ లో ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర కోదండరామస్వామి ఆలయ పునర్నిర్మాణానికి పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నాయి. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా పలువురు దాతలు విరాళాలు అందజేశారు. శివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఆలయ ఛైర్మెన్ నరేంద్ర చౌదరి 10 లక్షలు, లక్ష్మీరెడ్డి మరియు శ్రీనివాస్ చౌదరిలు 6లక్షలు, మాధవీలత 2లక్షలు, శివరాం ప్రసాద్ 2లక్షలు, చిరంజీవి రెడ్డి , చరిత, మల్కారి రామచంద్రారావు కుమారులు రూ.10,1116, బల్లా పల్లవి, ఆదిశేషయ్య రూ.10116, చంద్రమౌళి ఒక లక్ష రూపాయలతో పాటు మరికొందరు దాతలు విరాళాలు అందజేశారు. దీంతో విరాళ మొత్తం 2677905 రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ శివాలయం పునర్నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. 102 ఏళ్ల చరిత్ర ఉన్న శివాలయం పునర్నిర్మాణం కోసం 8 నెలల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు వెళ్లామన్నారు. ఆయన వెంటనే స్పందించి దేవాదాయ శాఖకు సంప్రదించాలని సూచించారన్నారు. అక్కడ మంత్రి ఆనం నారా రామనారాయణరెడ్డి ఆలయ చరిత్ర తెలుసుకొని 80 శాతం నిధులు మంజూరు చేశారన్నారు. మిగిలిన 20 శాతం నిధులకు దాతలు సహకరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున విరాళాలు వస్తున్నాయని నగరంలో భక్తులు తమ శక్తి కొద్దీ విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. నగరంలో పురాతన ఆలయాల పునర్నిర్మాణం చేపట్టే విధంగా భవిష్యత్తులో పనిచేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు కూడా విరాళాల కోసం బాగా పనిచేస్తున్నారన్నారు. వచ్చే మాఘ మాసానికి పనులు ప్రారంభిస్తామని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్ చేత ఆప్టా 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**విద్యా రంగాన్ని పటిష్టం చేసేందుకు ఉపాధ్యాయ సంఘాల సహకారం అవసరం. జిల్లా కలెక్టర్ ఎ. సిరి**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎ. సిరి నేడు కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఎ.పి. ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీ మరియు క్యాలెండర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లాలో విద్యా రంగాన్ని మరింత పటిష్టంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని కోరారు. పాఠశాలల పనితీరు మెరుగుపడేలా ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ స్వయంగా పాఠశాలలను సందర్శిస్తూ తగిన సూచనలు ఇస్తున్నారని ప్రశంసించారు. విద్యాభివృద్ధికి ఆప్టా తరఫున సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. తదుపరి కార్యక్రమంలో పాణ్యం శాసన సభ్యురాలు శ్రీమతి గౌరు చరిత వెంకట రెడ్డి కి ఆప్టా డైరీని బహూకరించగా, ఆమె చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు నిర్వహించి విద్యా వ్యవస్థను దెబ్బతీసిన 117 జీవోలను రద్దు చేయడం, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా పోస్టుల భర్తీ చేయడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని పేర్కొన్నారు. సేవలో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని, అందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆప్టా నాయకులు కర్నూలు జిల్లా విద్యాధికారి సుధాకర్ ని కలిసి డైరీ, క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా గత నెల కల్లూరు మండలం పెద్దపాడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదవీ విరమణ చేసిన ఆప్టా రాష్ట్ర నాయకుడు పి. రాజసాగర్ ని శాలువాతో సన్మానించారు. పదో తరగతి ఫలితాలు మెరుగుపడేలా అన్ని చర్యలు తీసుకుంటామని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా విద్యాధికారి తెలిపారు. తదనంతరం ఆప్టా బృందం జిల్లా సమగ్ర శిక్ష అధికారి లోకరాజు ని కలిసి డైరీ, క్యాలెండర్‌ను బహూకరించింది. పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి సూచనలతో చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలల సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని ఆప్టా నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు కాకి ప్రకాష్ రావు, సీనియర్ నాయకుడు పి. రాజసాగర్, జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మునగాల మధుసుధన్ రెడ్డి, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, కర్నూలు జిల్లా కార్యదర్శి శివశంకర్, మహబూబ్ భాషా, కర్నూలు మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, తేజేశ్వరుడు, అమర్, చిన్నబాబు, రమేష్, నాగరాజు, మహేష్ తదితర ఆప్టా నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ రామకృష్ణారెడ్డి కి విప్లవ జోహార్లు

**ఘన నివాళులర్పించిన రైతు కూలీ సంఘం డివిజన్ కమిటీ**



**అనంతపురం గుంతకల్, జనవరి 03,(రిపబ్లిక్ న్యూస్):**



గుంతకల్ నియోజకవర్గం పరిధిలోని కసాపురం కమిటీ అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో కామ్రేడ్ రామకృష్ణారెడ్డి 13వ వర్ధంతి,కామ్రేడ్ రామస్వరూపారెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతపురం ఉమ్మడి జిల్లాల్లో రైతాంగ పోరాటాల్లో బలమైన ఉద్యమాలు చేసి భూమికోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కొందరి స్వార్థ ప్రయోజనాలకు అడ్డంగా ఉన్నారని వాకింగ్ చేస్తున్న సందర్భంలో దారుణంగా చంపడం జరిగింది. అదే కుటుంబంలో తండ్రి వారసత్వంగా కామ్రేడ్ రామస్వరప్పారెడ్డి ఐ ఎఫ్ టి యు సంఘంలో కార్మికుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న తరుణంలో కార్మికుల పక్షాన నిలబడినందుకు అతి దారుణంగా చంపడం జరిగింది. వీరి యొక్క ఆశయ సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని జోహార్ కామ్రేడ్ రామస్వరూపారెడ్డి జోహార్ కామ్రేడ్ రామకృష్ణారెడ్డి అని నినాదాలు చేస్తూ... మీరు ఎత్తిన ఎర్రజెండా మేము పడతామని ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిన కామ్రేడ్స్ కి ఇవే మా విప్లవ జోహార్లు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు కసాపురం కమిటీ జక్కన్న, లక్ష్మయ్య, పుల్లన్న, మద్దిలేటి, అమ్మ సుశీల తదితరులు పాల్గొని నివాళు లర్పించడం జరిగింది.

# ఉల్లి రైతులకు రూ.130 కోట్ల పరిహారం జమ

**అన్నదాతకు అండగా నిలిచిన చంద్రబాబు ప్రభుత్వం**

**కర్నూలుకడప జిల్లాల్లో 37,752 మంది రైతులకు హెక్టారుకు రూ.50 వేలు -నేరుగా ఖాతాల్లో జమ**

**కర్నూలు జిల్లాలోనే 31,352 మంది రైతులకు రూ.99.92 కోట్లు : మంత్రి అచ్చెన్నాయుడు**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**

రైతు శ్రేయస్సే తమ ప్రభుత్వ ధ్యేయమని, రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అన్నదాతకు అండగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కోడుమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే కార్యక్రమంలో మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, టీజీ భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, అకాల వర్షాల కారణంగా ఉల్లి రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారని తెలిపారు. రైతుల కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి, హెక్టారుకు రూ.50,000 చొప్పున పరిహారం అందించేందుకు రూ.130 కోట్లను మంజూరు చేశారని తెలిపారు. కర్నూలు, కడప జిల్లాలకు చెందిన మొత్తం 37,752 మంది రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో పరిహారం జమ చేసినట్లు చెప్పారు. ఇందులో కర్నూలు జిల్లాలోనే 31,352 మంది రైతులకు రూ.99.92 కోట్లు జమయ్యాయని వెల్లడించారు. వ్యవసాయం, ఇరిగేషన్ రంగాలు రాష్ట్ర అభివృద్ధికి కీలకమని పేర్కొన్న మంత్రి, 201419 కాలాన్ని వ్యవసాయ రంగానికి స్వర్ణయుగంగా అభివర్ణించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి భిన్నంగా, ప్రస్తుత ప్రభుత్వం రైతుల సమస్యలపై తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ ద్వారా మిరప, కోకో, పొగాకు, మామిడి రైతులను ఆదుకున్నట్లు తెలిపారు. ఉల్లి రైతుల విషయంలో కూడా చరిత్ర సృష్టిస్తూ, గతంలో ఇచ్చే రూ.25 వేల పరిహారానికి మరో రూ.25 వేలును జోడించి మొత్తం రూ.50 వేలు అందించామని మంత్రి తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ.20 వేల ఆర్థిక సహాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మూడు గ్యాస్ సిలిండర్లు వంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పాలన సాగిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# కుప్పం నియోజకవర్గం లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

## ఘన నివాళులు తెలిపిన బహుజన సేన బృందం





**(రిపబ్లిక్ న్యూస్ )శాంతిపురం జనవరి 3**

కుల వ్యవస్థపై పోరాడిన విప్లవ వనిత సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం.1848లోనే అక్షర సేద్యం చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే.బహుజన సేన- చిత్తూరు జిల్లా కమిటీ శాంతిపురం మరియు కుప్పంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా కుప్పం పట్టణ అంబేద్కర్ సర్కిల్ మరియు శాంతిపురం అంబేద్కర్ సర్కిల్ లో తొలి చదువుల తల్లి,భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే గారి చిత్ర పటానికి, బహుజన సేన చిత్తూరు జిల్లా మరియు కుప్పం నియోజకవర్గం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ మాట్లాడుతూ మహిళలు విద్యా రంగంలోను అన్ని రంగాలలో సమాన హక్కులు అవకాశాలు కల్పించాలని సావిత్రిబాయి పూలే గారు ఎన్నో పోరాటాలు చేశారని.తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు.పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ూవీ.శివకుమార్, కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్,అధికార ప్రతినిధి వేణు,శాంతిపురం మండల అధ్యక్షులు జై చంద్ర, అధికార ప్రతినిధి మంజునాథ్, యూత్ అధ్యక్షులు శ్రీనాథ్ బాబు,బహుజన సేన నాయకులు గోపి, తుమ్మసి సుబ్రహ్మణ్యం,మురళి తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులు ఏకమవ్వాలి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలి

**-డాక్టర్ భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్.**

**మార్చిలో మదనపల్లి కు అంబేద్కర్ మనవడు రాక బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు**






**మదనపల్లి జనవరి 3 రిపబ్లిక్ న్యూస్**

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే గారి 195వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కుతుబుల్లాపూర్ హెచ్ఎంటి గ్రౌండ్స్ నందు.. మేం ఎంతో మాకు అంత, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ రంగాల్లో, వాటా కావాలని. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మనుమడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ గారి ముఖ్యఅతిథిగా జరిగిన బహుజన సభ పెద్ద ఎత్తున రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పిఐ )వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు హాజరయ్యారు... ఈ కార్యక్రమానికి కర్ణాటక ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల నుంచి బహుజన నాయకులు విచ్చేశారు. పెద్ద ఎత్తున సమతా సైనిక్ దళ్ వారు పట్టణంలో స్వాగత ర్యాలీ నిర్వహించి భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ గారినివారు పట్టణంలో స్వాగత ర్యాలీ నిర్వహించి భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్ గారికి స్వాగతం పలికారు. రాజకీయంగా భవిష్యత్తులో బహుజనులంతా ఏకంగా కావాలని దక్షిణ భారతదేశంలో ఆర్ఎస్ఎస్ బిజెపిలకు స్థానం లేకుండా చేయాలని... అందరినీ ముందుకు కలుపుకొని పోవాలని వీరు కోరారు.. మార్చి నెలలో ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా మదనపల్లెకు కూడా అంబేద్కర్ మనవడు భీమ్రావు అంబేద్కర్ గారు వస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ చందు గారితో పాటు.. మావిళ్ళ వెంకటేష్ బుట్టిగాళ్ల వెంకట్ రాముడు, వాన నాగేశ్వరరావు గారు బుడగ జంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములపై అగ్రవర్ణాల పెత్తనం

## దళితుల భూములను శివ ప్రసాద్ రెడ్డి కాజేసేందుకు కుట్ర

## భూములను ఆక్రమించి దాడులకు తెగబడుతున్న శివ ప్రసాద్ రెడ్డి , అతని ఇద్దరు సోదరులు

**అనంతపురం క్రైమ్, జనవరి 03, (రిపబ్లిక్ న్యూస్):**

దళితులు ఎన్నో ఏళ్లుగా ఆ భూమిని నమ్ముకుని బ్రతుకు జీవుడా అని జీవనాన్ని కొనసాగిస్తున్నారు. వేసిన పంటలు సరిగా పండక అప్పులు చేసి అవి తీర్చలేక అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న దళిత సామాజిక వర్గానికి చెందిన భూములను అదే గ్రామానికి చెందిన శివప్రసాద్ రెడ్డి కాజ్ చేసేందుకు కుట్ర పన్నాడు. తమ పొలం పక్కనే ఉన్న దళితుల భూములు పై కన్నేసి ఎలాగైనా స్వాధీనం చేసుకోవాలనే దురుద్దేశంతోనే దళితులను దళితుల భూముల్లోకి రానివ్వకుండా అడ్డుపడి దౌర్జన్యాలకు తెగబడుతున్నాడు. దళితులను కించపరుస్తూ... నువ్వు జిల్లాలో ఎవడికి చెప్పుకుంటావో చెప్పుకో.. దిగేదేమి లేదంటూ... భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. భయం గుప్పిట్లో బతుకుతున్న దళిత సామాజిక వర్గానికి అండగా నిలిచేదెవరు.



శివప్రసాద్ రెడ్డి, అతని ఇద్దరు సోదరులు తమ భూములలోకి రానివ్వకుండా దాడులు చేస్తున్నారని తెలుపుతున్న దళిత కుటుంబాల వ్యక్తులు

### జిల్లాలో దళితుల భూములకు రక్షణ కరువైంది

కులాల పేరుతో దూషిస్తూ దళిత సామాజిక వర్గాలపై దాడులకు తెగబడుతూ వారి పొలాలను లాక్కునేందుకు శివ ప్రసాద్ రెడ్డి అనేక ప్రయత్నాలు చేస్తున్నాడు. తమ పొలాల్లోకి వెళ్లకుండా దళితులను అడ్డుకొని దాడులకు తెగబడుతున్నాడు. శివప్రసాద్ రెడ్డి దళితుల భూములను లాక్కునేందుకు వారిని హత్య చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడు. ఎలాగైనా దళితుల భూములను దక్కించుకోవాలనే దురుద్దేశంతోనే దళిత పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుపడి భూములలోకి వస్తే చంపుతానంటూ బెదిరిస్తున్నాడు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక దళితులు భయం గుప్పట్లో బ్రతుకుతున్నారు.1990లో దళితులకు ప్రభుత్వం భూమిని మంజూరు చేసింది. అందులో భాగంగా 25 ఏళ్ల పాటు సాగులో ఉన్న దళితులపై అదే గ్రామానికి చెందిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన శివారెడ్డి దళితుల భూములను అక్రమంగా సాగు చేసుకుంటూ తమ భూములోకి రానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్నారని దళితులు పేర్కొన్నారు. ప్రభుత్వం దళితులకు మంజూరు చేసిన భూములలో దళితులు సాగు చేసుకుంటున్న వాటిపై అగ్రవర్ణాలు జీర్ణించుకోలేక దళితుల భూమిని కాచేయాలని ఉద్దేశంతో ఇబ్బందులకు గురిచేసి భూమినెల్లా కొనే ప్రయత్నం చేస్తున్నారని దళిత సామాజిక వర్గానికి చెందిన ముత్యాలప్ప, మురళి వాపోయారు.అనంతపురం రూరల్ మండలం కందుకూరుకు చెందిన దళిత ముత్యాలప్పకు 1990లో సర్వేనెంబర్ 389/2 లో 5.12 ఎకరాల భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటినుండి ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. అయితే 2014లో మనవడు అయినా మురళి పేరు మీద ఆ భూమిపై పట్టాదారు పాసుపుస్తకాలు పొందారు. ఆర్ ఓ ఆర్ చట్టం ప్రకారం వన్ బి, అడంగల్, ఆన్లైన్ లో మురళి మీద నమోదు చేయించారు. సర్వహకులు కలిగిన మురళి ఆ భూమిపై కందుకూరు బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకున్నాడు. అయినప్పటికీ ఆ భూమి లోకి దళితులను రానివ్వకుండా శివప్రసాద్ రెడ్డి అడ్డుపడి దాడులు చేస్తున్నారని ముత్యాలప్ప, మురళి ఆవేదన వ్యక్తం చేశారు. శివ ప్రసాద్ రెడ్డి పొలం పక్కనే ఉన్న దళితుల పొలాల భూమలను కాజేసేందుకు భారీ కుట్ర పన్నాడు. ఆ భూమిని ఎలాగైనా తమ సొంతం చేసుకోవాలని దళితులను హత్యలు చేయడానికి పథకం రచించాడు. అందులో భాగంగానే శనివారం దళితులు తమ పొలాల్లోకి వెళితే చంపుతానని బెదిరిస్తున్నాడని వాపోయారు. గత 25 సంవత్సరాలుగా ప్రభుత్వం తమకు మంజూరు చేసిందని, ఉన్న భూమిని కూడా శివప్రసాద్ రెడ్డి, అతని ఇద్దరి సోదరులు లాక్కున్నారని తీవ్రవేదన వ్యక్తం చేశారు.

### జిల్లా కలెక్టర్ తమకు న్యాయం చేయాలని వేడుకోలు

కందుకూరు గ్రామంలో దళిత ముత్యాలప్ప తన మనవడు మురళి పేరు మీద 2014లో రెవెన్యూ రికార్డుల ప్రకారం వన్ బి, అడంగల్, ఆన్లైన్ నమోదు చేశామన్నారు. 1990లో ప్రభుత్వం భూమిని మంజూరు చేసిందని ముత్యాలమ్మ పేర్కొన్నారు. అయితే తన మనవడు పేరు మీద ఉన్న భూమిని శివప్రసాద్రెడ్డి, అతని సోదరులు ఇద్దరు తమ భూమిని లాక్కునేందుకు కుట్ర పన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో దళితుల భూములను లాక్కునేందుకు శివప్రసాద్ రెడ్డి, అతని సోదరులు ఇద్దరు దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. వారి నుంచి తమకు ప్రాణహాణం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి తమ భూములలోకి రానివ్వకుండా అడ్డుపడుతున్న శివ ప్రసాద్ రెడ్డి, అతని ఇద్దరు సోదరులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ స్పందించకపోతే తమ కుటుంబాలకు ఆత్మహత్యలే శరణం అంటూ వేడుకున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. దళితుల భూములను కాజేసిన శివప్రసాద్రెడ్డి, అతని ఇద్దరు సోదరులపై జిల్లా కలెక్టర్ ఏ విధమైన చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే.

# శాంతిపురం నడిబొడ్డున అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి






**శాంతిపురంజనవరి 3. (రిపబ్లిక్ న్యూస్)**

బహుజన సేన ఆధ్వర్యంలో చదువుల తల్లి సాక్షాత్తు సరస్వతి దేవి..... అన్నగారిన వర్గాల శూద్రుల బాలికల మహిళ ల పట్ల ఆరాధ్య దైవంగా నిలిచిన సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా ...బహుజనసేన కుప్పం నియోజకవర్గం అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు అణగారిన వర్గాల పట్ల శూద్రుల పట్ల ఆవిడ చేసిన మంచి పనులు ఎన్నో.. 1848లో శూద్రులకు అనగారిన వర్గాలకు పాఠశాలలు ఏర్పరిచి మరియు పాఠశాలకు చదువులు చెప్పి ఆ సమయంలో అగ్రవర్ణాలకు కొంతమందికి అది నచ్చలేదు.... పట్టు వదలకుండా ఆవిడ రోజు అనగారిన వర్గాల బాలికలకు చదువు చెప్పించడం కోసం పాఠాలు చెందుతూ రోజు వెళుతూ వస్తూ ఉంటుంది కొంతమంది అగ్రవర్ణాలు... ఆవిడ మీద బురద చల్లడం రాళ్లు విసరడం ..భౌతిక దాడులు చాలా ఎదుర్కొన్నారావిడా ఇలాంటి వారికి కదా ఈ సమాజం విగ్రహాలు పెట్టి ఫోటోలు పెట్టి పూజలు చేయాల్సింది మా బహుజన సేన తరపు నుంచి కూడా పుస్తకాలు పెన్నులు బ్యాగులు ఇలాంటివి కూడా బాగా చదువుకునే విద్యార్థులకు అన్నగారిన వర్గాల పిల్లలకు దళితుల పిల్లలకు అందరికీ ఇలాంటి కార్యక్రమాలు చేస్తామని నియోజకవర్గ అధ్యక్షులు మహేష్ కుమార్ తెలియజేయడం జరిగింది... ఈ మహోన్నతమైన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన జిల్లా ఉపాధ్యక్షులు కుమార్ మరియు శివ జిల్లా ప్రధాన కార్యదర్శి అదేవిధంగా నియోజకవర్గ నాయకులు రవి వేణు.... శాంతిపురం మండల అధ్యక్షులు జయచంద్ర... శాంతిపురం మండల అధికార ప్రతినిధి +మంజునాత్ శాంతిపురం మండల యువత అధ్యక్షులు బాబు అదేవిధంగా ఆటో యూనియన్ లీడర్ సుబ్బయ్య గారు తదితరులు అంబేద్కర్ అభిమానులు ఈ కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయడం జరిగింది...

# కుల వ్యవస్థపై పోరాడిన విప్లవ వనిత సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిద్దాం.

**1848లోనే అక్షర సేద్యం చేసిన ధీరవనిత సావిత్రిబాయి పూలే.**

**బహుజన సేన- చిత్తూరు జిల్లా కమిటీ**






**కుప్పం రిపబ్లిక్ న్యూస్ జనవరి 3**సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా కుప్పం పట్టణ అంబేద్కర్ సర్కిల్ మరియు శాంతిపురం అంబేద్కర్ సర్కిల్ లో తొలి చదువుల తల్లి,భారతీయ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే గారి చిత్ర పటానికి, బహుజన సేన చిత్తూరు జిల్లా మరియు కుప్పం నియోజకవర్గం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథి బహుజన సేన జిల్లా అధ్యక్షులు బుర్ర సతీష్ మాట్లాడుతూ మహిళలు విద్యా రంగంలోను అన్ని రంగాలలో సమాన హక్కులు అవకాశాలు కల్పించాలని సావిత్రిబాయి పూలే గారు ఎన్నో పోరాటాలు చేశారని.తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని. ఆమె ఆధునిక భారతదేశంలో మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు.పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ూవీ.శివకుమార్, కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్,అధికార ప్రతినిధి వేణు,శాంతిపురం మండల అధ్యక్షులు జై చంద్ర, అధికార ప్రతినిధి మంజునాథ్, యూత్ అధ్యక్షులు శ్రీనాథ్ బాబు,బహుజన సేన నాయకులు గోపి, తుమ్మసి సుబ్రహ్మణ్యం,మురళి తదితరులు పాల్గొన్నారు.




**చిత్తూరు జిల్లా ప్రతినిధి జనవరి 3(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 లో ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లా లో సీఐటీయూ కార్యాలయం లో 104 జిల్లా గౌరవ అధ్యక్షుడు గంగరాజు ఆధ్వర్యంలో అనుబంధ సంఘాల అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయటం జరిగినది.భవ్య యాజమాన్యం 104 ఉద్యోగుల కు తీవ్రమైన అన్యాయం చేస్తుంది. ఉద్యోగులకు సమస్యలు పెరిగిపోయాయి. ఎన్ని సార్లు యాజమాన్యం ని కలిసి సమస్య లు పరిస్కారం కోసం ప్రయత్నం చేసినా ఫలించలేదు. కావున తప్పని పరిస్థితి ల్లో 104 ఉద్యోగులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. డిసెంబర్ 19వ తేదీనుండి జనవరి 2026 వ తేదీ వరకు ముందస్తు నోటీసు జారీ చేసి వివిధ రూపాల్లో మా నిరసన కార్యక్రమాలు చేస్తూ వున్నాము. మా సమస్యలు పరిస్కారం కాకపోతే మరింత ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని తెలియచేస్తున్నాము..ఈ నిరసన కార్యక్రమాలు లో భాగం గా జిల్లా సీఐటీయూ కార్యాలయం లో అన్నీ సీఐటీయూ అనుబంధ సంఘాల తో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. విఠల్ గారు మాట్లాడుతూ భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలు సవరించి పూర్తి వేతనాలు చెల్లించాలి అని, దానితో పాటుగా ప్రభుత్వం కూడా జీతాలు పెంచే ఆలోచన చెయ్యాలి అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మణికంఠ మాట్లాడుతూ తొలగించిన క్యాజువల్ లీవ్ లు పునారిద్దరించాలి అన్ని ప్రభుత్వ సెలవు 104 కి కూడా వర్తింప చెయ్యాలి అని డిమాండ్ చేశారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి ఉద్యోగుల మీద పని ఒత్తిడి తగ్గించాలి. ఇప్పుడున్న పూల్ విధానం సరి అయింది కాదు కావున పునరాలోచన చెయ్యాలి అని అన్నారు.భాస్కర్ మాట్లాడుతు 104 లొ పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు స్లాబ్ అమలు కి చర్యలు తీసుకోవాలి.అదే విదంగా104 డేటా ఎంట్రీ ఆపరేటర్ కి ప్రభుత్వ ఔట్ సోర్సింగ్ + ూ.అశీ. 7. ప్రకారం 18,500 వేతనాలు ప్రభుత్వం సవరించాలి అని తెలియచేసారు సీఐటీయూ యూనియన్ జిల్లా ఉప అధ్యక్షుడు గంగరాజు మాట్లాడుతూ భవ్య యాజమాన్యం 104 మీద చేస్తున్న చర్యలు మీద ప్రశ్నించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీద అక్రమ సస్పెన్షన్ రద్దు చెయ్యాలి లేకపోతే ఉద్యమం మరింత తీవ్ర తరం చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమం లో 104 జిల్లా అధ్యక్షుడు గంగరాజు,ప్రెసిడెంట్ విక్టర్ ,మణికంఠ ,భాస్కర్, శ్రీకాంత్,104 ఎంప్లాయిస్ తో పాటు 108 జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, 102 జిల్లా అధ్యక్షుడు నాగరాజు పాల్గొనడం జరిగినది. వీరితో పాటు ఆశ , అంగన్వాడీ,కార్మికులు ఇతరులు పాల్గొనడం జరిగినది.

# ఉల్లి పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేసేందుకు

# కర్నూలుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు

### మంత్రిని ఘనంగా స్వాగతించిన జిల్లా టీడీపీ నేతలు - రైతులకు తక్షణ పరిహారం అందిస్తామని హామీ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడు ఉల్లి పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించే అంశంపై కర్నూలు జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీమతి గుడిశె క్రిష్ణమ్మ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు మంత్రివర్యులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు & వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి. భరత్, కర్నూలు పార్లమెంట్ సభ్యులు పంచలింగాల నాగరాజు, పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితా రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి పాల్గొన్నారు. అలాగే కేడీసీసీ బ్యాంకు చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్,



జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి పూల నాగరాజు యాదవ్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు సోమిసెట్టి నవీన్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు సోమిశెట్టి శ్రీకాంత్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు వై.ఎస్. అబ్బాస్, జిల్లా ఐటిడిపి అధ్యక్షులు గట్టు తిలక్, రవి చంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ



సందర్భంగా మంత్రి అచ్చం నాయుడు ఉల్లి రైతుల పరిస్థితిని తెలుసుకొని, పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వ పరంగా తగిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రైతుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా

# బి. క్రాంతి నాయుడు నియామకం

### ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఆదేశాలతో నియామకం

### పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని క్రాంతి నాయుడు ప్రకటన

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 3)**



కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం కోఆర్డినేటర్, న్యాయవాది బి. క్రాంతి నాయుడు నియమితులయ్యారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుల జాబితా నుంచి కర్నూలు జిల్లాకు క్రాంతి నాయుడును జిల్లా అధ్యక్షునిగా నియమించినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా క్రాంతి నాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష పదవి అప్పగించినందుకు జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, శ్రీమతి సోనియా గాంధీ, శ్రీమతి ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కేసి వేణుగోపాల్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డిలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన జిల్లా నాయకులు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కర్నూలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కీలక నిర్ణయాలు

### ప్రజల సంతృప్తి పెంపే లక్ష్యంగా సమన్వయంతో కార్యాచరణ

## రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలుజిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జనవరి 3,(రిపబ్లిక్ న్యూస్):**భూసమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకున్న నేపథ్యంలో, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి ప్రజల సంతృపి-- స్థాయిని పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో భూసమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై జాయింట్ కలెక్టర్ కొల్లాబతు--ల కారీ--క్‌తో కలిసి రెవెన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, దీర్ఘకాలిక భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలకమైన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. వివిధ రకాల భూ సమస్యలపై ప్రజల్లో సంతృపి-- స్థాయి పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన విధి విధానాలను జారీ చేసిందన్నారు. ఈ విధానాల అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి బాధ్యతలను అధికారులకు కేటాయించినట్లు తెలిపారు. భూసమస్యల పరిష్కారానికి అధికారుల వారీగా కేటాయించిన బాధ్యతలు1)జిల్లా కలెక్టర్ : నిషేధిత



భూముల జాబితాలో భూములను చేర్చడం2)జాయింట్ కలెక్టర్ :--ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్పు--22-ఏ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించిన భూములపై ఆర్డీఓ ఉత--ర్వులపై 30 రోజులలో అప్పీల్ పరిష్కారం3) ఆర్డీఓ (రెవెన్యూ డివిజనల్ అధికారి) :--భూ వర్గీకరణ మార్పులు--22-ఏ నిషేధిత భూముల జాబితా నుండి భూముల తొలగింపు--డిస్ప్యూట్ రిజిస్టర్‌లో చేర్పులు / తొలగింపులు--రీసర్వే పూరై--న గ్రామాల్లో సవరణలు(విసీ--ర్ణ సవరణలు, సర్వే రికార్డుల మార్పులు, పట్టాదారు పేరు మార్పు, భూ వర్గీకరణ మార్పులు)4)తహశీల్దార్ :--కోర్టు ఉత--ర్వుల అమలు--సర్వే నంబర్ల చేర్పులు, మార్పులు--నోషనల్ ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు--జీరో ఖాతా నుండి రెగ్యులర్ ఖాతాకు మార్పు--డూప్లికేట్ సర్వే నంబర్ల తొలగింపుఇక భూ సమస్యల పరిష్కారానికి ప్రజలకు మరింత సులభంగా సేవలు అందించేందుకు జిఎస్డబ్ల్యూఎస్ ద్వారా ఐదు కొత-- రెవెన్యూ సేవలను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామ/ వార్డు సచివాలయాల ద్వారా అందిసు--న్న కొత-- రెవెన్యూ సేవలుకోర్టు ఉత--ర్వుల ఆధారంగా మ్యుటేషన్2000 సంవత్సరానికి ముందు నమోదైన లావాదేవీలకు మ్యుటేషన్అసైన్డ్ భూముల వారసులకు (ఇతర వారసత్వంతో పాటు) మ్యుటేషన్తప్పిపోయిన / నకిలీ సర్వే నంబర్లను చేర్చడం లేదా తొలగించడం. ఒక పట్టాదారుడికి ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు ఉన్న చోట ఖాతాల తొలగింపు, అలాగే మరణించిన వ్యకు--ల భూములను చట్టబద్ధంగా నమోదు చేసి అనవసర ఖాతాల తొలగింపు భూసమస్యల పరిష్కారంలో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువుల్లో సమస్యలు పరిష్కరించి ప్రజల్లో నమ్మకం పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ గా డాక్టర్ వి.అనిల్ కుమార్

### 9 మందితో ఆదివారం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**నంద్యాల బ్యూరో, జనవరి 03,(రిపబ్లిక్ న్యూస్):**



నంద్యాలలో పురాతనమైన ప్రముఖ ఆలయం శ్రీ ఆంజనేయ కోదండ రామస్వామి దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం నూతన ధర్మకర్తల మండలిని నియమించింది. చైర్మన్ గా నంద్యాలకు చెందిన ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డాక్టర్ వి.అనిల్ కుమార్ ను ఎంపిక చేశారు. సభ్యులుగా బి.పద్మావతి, బి. బజరి, యం. నాగయ్య, ఎ. భారతి, ఎం. గురు బాబు,కె.వెంకటలక్ష్మి, ఎన్. జంబులయ్య, జి. వి. సుబ్బయ్య లను నియమించారు. జనవరి 4వ తేదీ ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు దేవాలయం ప్రాంగణంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహిస్తారు. తదుపరి సమావేశం విక్టోరియా రీడింగ్ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మైనారిటీ సంక్షేమ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా, గౌరవ అతిధులుగా జిల్లా కలెక్టర్ రాజకుమారి,పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి, విశిష్ట అతిథులుగా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి.ఫిరోజ్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవి కృష్ణ,రోటరీ జిల్లా మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామ మూర్తి లను, పట్టణ ప్రముఖులను, నాయకులను ఆహ్వానించామని చైర్మన్ గా ఎంపికైన డాక్టర్ అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పదవికి తనను,సభ్యులను ఎంపిక చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,మంత్రి ఫరూక్ కు ధన్యవాదాలు తెలిపారు. ప్రమాణ స్వీకారం తర్వాత ధర్మకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి అధికారులతో చర్చించి మంత్రి ఫరూక్ సహకారంతో ఆలయ అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తామని నూతన చైర్మన్ డాక్టర్ వి అనిల్ కుమార్ తెలిపారు.

## చౌక దుకాణాలను తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్.

**నంద్యాల బ్యూరో, జనవరి 03,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లా నంద్యాల మునిసిపాలిటీ పరిధిలోని బొమ్మల సత్రం వార్డు నెంబరు32 లో గల చౌక దుకాణం నెం. 1384121 ను జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ శనివారం ఉదయం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నంద్యాల మునిసిపాలిటీ పరిధిలోని రేషన్ కార్డు దారులకు కిలో గోధుమ పిండిని రూ. 20/-కే అందిస్తున్నట్లు తెలిపారు.



శనివారం రోజున బొమ్మల సత్రం వార్డు నెంబరు32 లోని చౌక దుకాణం నెం. 1384121 వద్ద జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా రేషన్ కార్డు దారులకు గోధుమ పిండిని పంపిణీ చేశారు..అలాగే నంద్యాల అర్బన్ ఏరియాలోని అన్ని చౌక ధరల దుకాణాలలో గోధుమ పిండిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రేషన్ కార్డు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చౌక దుకాణంలో నిత్యావసర వస్తువుల పంపిణీ విధానాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీ జ్యోతి రవి బాబు, నంద్యాల జూణు వీఎూ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి

### కృషి, పట్టుదల, తపనతోనే విజయ శిఖరాలకు చేరుకోవచ్చు

### ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి





**నంద్యాల బ్యూరో, జనవరి 3,(రిపబ్లిక్ న్యూస్):**విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి, పట్టుదల, నేర్చుకోవాలనే తపనతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం సమీపంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌ను కలెక్టర్ సందర్శించారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా పదో తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను స్వయంగా పరిశీలించి, పాఠ్యాంశాలపై విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులతో కలిసి పాఠ్యాంశాలను చదివించి వారి అభ్యసన స్థాయిపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన సూచనలు, సలహాలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశమై, రాబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాను రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలబెట్టాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల అభ్యసన విధానంపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకుముందు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి



పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి రోజుల్లో విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతున్న నేపథ్యంలో ముందుండాలంటే సరైన ప్రణాళికతో పట్టుదలగా చదవాలని సూచించారు. నేర్చుకోవాలనే తపనతో పాటు సానుకూల దృక్పథం కూడా అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఏ అంశం అర్థం కాకపోతే ఉపాధ్యాయులను నిర్భయంగా ప్రశ్నించి తెలుసుకునే తత్వం అలవర్చుకోవాలని, తద్వారా పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించవచ్చని అన్నారు. సబ్జెక్టులను యాంత్రికంగా కాకుండా వాటి సారాంశాన్ని లోతుగా అవగాహన చేసుకొని పాఠ్యపుస్తకాలను పఠనం చేయడం ద్వారా ఉన్నత విద్యకు పునాది పడుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అలాగే జిల్లాలోని 281 పాఠశాలల్లో పదో తరగతి పరీక్షల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు అన్ని శాఖల అధికారులను నియమించి నిరంతర పర్యవేక్షణలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే తనకు కేటాయించిన ఏపీ మోడల్ స్కూల్ ను సందర్శించి విద్యార్థులతో అభ్యాసన పద్ధతులపై ముచ్చటించడం జరిగిందన్నారు. అనంతరం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అలాగే జిల్లా స్థాయి స్పెల్ బీ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు లోకేష్, షారా లను మోమెంటో, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పీఓ నిత్యానంద రాజు, పాఠశాల ప్రిన్సిపల్ పి.ఎన్. మల్లికార్జునప్పతో పాటు ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృత విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్న నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు




**నంద్యాల క్రైం, జనవరి 3, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, శాంతిభద్రతలు మరింత బలోపేతం కొరకు విస్తృతంగా విసిబుల్ పోలీసింగ్ నిర్వహించాలన్న నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ ఆదేశాల మేరకు శనివారం నంద్యాల జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా, కట్టుదిట్టంగా, నిరంతరంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం వలన నేరాలకు ముందస్తు నియంత్రణ సాధించడంతో పాటు ప్రజల్లో భద్రతా భావాన్ని మరింత



పెంచేలా చర్యలు తీసుకుంటూ శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ, గంజాయి సహా నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు, నేర ప్రవృత్తులు కలిగిన వ్యక్తులపై గట్టి నిఘా కొనసాగిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారులలో ప్రయాణించువారు సీటు బెల్ట్ వినియోగించాలి. మైనర్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు చేయకూడదని అవగాహన కల్పిస్తూ మోటార్ వెహికల్ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసులు సూచిస్తున్నారు. తెలియని లింకులు క్లిక్ చేయరాదని, ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరితోనూ పంచుకోరాదని అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నారు. జిల్లాలో ఎవరైనా సైబర్ మోసాల బారిన పడిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు కాల్ చేసి సహాయం పొందడమే కాకుండా మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో శాంతి భద్రతలు మరింత పటిష్టంగా కొనసాగాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని జిల్లా పోలీసులు తెలిపారు. నీ చుట్టుపక్కల ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు గానీ లేదా 112 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా గాని కు గానీ సమాచారం అందించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డిని కలిసిన రుద్రారం గ్రామ వార్డ్ సభ్యులు.





**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 3 ( రిపబ్లిక్ న్యూస్)**ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన శంకరంపేట్ ఆర్ మండలంలోని రుద్రారం గ్రామ నూతన వార్డ్ సభ్యులు మాజీ సర్పంచ్ మంచాల. లక్ష్మణ్ తో కలసి మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మదేవేందర్ రెడ్డిని శనివారం వారి నివాసం హైదరాబాద్ కొంపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పద్మ దేవేందర్ రెడ్డి రుద్రారం గ్రామ వార్డ్ సభ్యులుకొంగరి.సత్యం,చేవెళ్ల.దుర్గయ్య, కర్రే.లాలు,ఆకుల.ప్రవీణ్ కుమార్ సుందు.బాలమ్మ స్వామిలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్బంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల్లో గెలవడం ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలని వార్డ్ సభ్యులకు సూచించారు.

## మాత సావిత్రిబాయి పూలే 195 పుట్టినరోజు సందర్భంగా వాణి విద్యాని కేతన్ స్కూల్లో సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం



**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 3( రిపబ్లిక్ న్యూస్)**



ఈ దేశంలో మొదటి ఉపాధ్యాయురాలు ఈమె వల్ల మహిళలకు బడుగు బలహీన వర్గాల పేద ప్రజల మహిళలకుచదువు చెప్పి ఎంతోమందిని జ్ఞానం వైపు నడిపించింది ముఖ్యంగా మాత సావిత్రిబాయి పూలే వల్లే చదువులు వచ్చాయి అని అక్కడున్న విద్యార్థులకు మరియు ఉపాధ్యాయురాలకు ఆమె జీవిత చరిత్ర చెప్పడం జరిగిందిఅదేవిధంగా ఉపాధ్యాయురాలకు సన్మానించడం జరిగిందిఈ సన్మాన కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ సుంకు వినయ్ కుమార్ గారు మరియు అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ ప్రశాంత్ కుమార్ గారుసీనియర్ నాయకులు బీఎస్పీ సంజీవఅన్నగారు మరొక సీనియర్ నాయకుడు జనార్దన్ అన్నగారు బ్యాగర్ శ్రీనివాస్ గారు రావడం జరిగిందిఈ కార్యక్రమాన్నిబహుజన సమాజ్ పార్టీ పటాన్చెరు అసెంబ్లీ ప్రెసిడెంట్ పడమటి శ్రీశైలం గారు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించా

## భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా



**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 3( రిపబ్లిక్ న్యూస్)**

మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎచీ+ూ భవన్ మెదక్ లో మహిళా ఉపాధ్యాయురాళ్లకు, అంగన్వాడీ టీచర్లకు ఆశ వర్కర్లకు, ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు భార్యాభర్తలు మహాత్మా జ్యోతి భా పూలే, సావిత్రి బాయి పూలే ఇద్దరు కూడా అప్పటి సమాజంలో ఉన్నటువంటి నిరక్షరాస్యతను ఆసరాగా చేసుకొని సతీసహగమనం, అంటారని తనం నిర్మూలనకు మహిళల చదువు ఒకటే మార్గమని ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని అవమానాలు సమాజానికి తమ జీవితాలను త్యాగం చేసి ఆదర్శ దంపతులుగా చరిత్ర లో నిలిచినారని కొనియాడం జరిగిందిలి ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నోముల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం,గౌరవ అధ్యక్షులు గంగారాం, రాష్ట్ర వంజరి సెక్రటరీ బొల్లారం రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ బీమారి శ్రీనివాస్, =ుజ దీజ రిటైర్డ్ ఎంప్లాయ్ శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్,స్వామి నాయి, ఎ=ఖీ ంష్ట్రుఱఎ హైమద్,వీ=ూా బాలరాజు,మాజీ ఎంపీపీ అరుణ, ఎ=ఖీ్రా=ూా ముక్తా బాయి, చీూ=ఱ శ్రీదేవి, సాప రవి, అనిల్,భూపతి యాదవ్, బాల్ రాజు యాదవ్, సాయిలు,లాలయ్య, రామస్వామి పాల్గొన్నారు

## అందోల్ జోగిపేట్ మున్సిపల్ ఎన్నికల ఆరో వార్డ్ అభ్యర్థిగా బీసీ రిజర్వేషన్ వస్తే బరిలో నేనున్నానంటూ BRS నాయకులు రొయ్యల సత్యం ముదిరాజ్

**ఆందోల్ జనవరి 3 ( రిపబ్లిక్ న్యూస్ )**



తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమంలో పాల్గొన్న అందోల్ యిు౩ ఆధ్వర్యంలో జమ్మికుంట సాయిలు బృందం ఆధ్వర్యంలో తెలంగాణ ధూంధాం ఏర్పాటుచేసి మరెన్నో కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 లో మొదటిసారిగా అందోల్ జోగిపేట్ నగర పంచాయతీ ఎన్నికల లో అందోల్ జోగిపేట్ మున్సిపల్ ఏడో వాడు నుండి టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీచేసి అందోల్ మాజీ సర్పంచ్ & మాజీ ఎంపీటీసీ రాచకొండ ప్రదీప్ గౌడ్ చేతిలో స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగింది ఆయనను గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే బాబు మోహన్ గారు తిరుమలయ్య చెరువు ఆయకట్ట చైర్మన్గా రొయ్యల నాగరాణి సత్యం గారిని నియమించడం జరిగింది ఆ తర్వాత అందోల్ జోగిపేట్ మున్సిపల్ ౧=ూ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా రొయ్యల నాగరాణి సత్యం మరియు రైతు సమన్వయ సమితి కమిటీ సభ్యురాలుగా కూడా అవకాశం కల్పించడం జరిగింది ఉద్యమం నుండి ఇప్పటివరకు పార్టీలోనే కొనసాగుతున్నారు ప్రస్తుతం అందోల్ జోగిపేట్ మున్సిపల్ ఆరో వార్డు ఇంచార్జిగా రొయ్యల సత్యం కొనసాగుతున్నారు మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ గారి ఆశీస్సులు తనకే ఉన్నాయంటూ 6 వార్డ్ బీసీ రిజర్వేషన్ బరిలో నేను ఉంటానని తెలిపారు

# స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు

**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 3 ( రిపబ్లిక్ న్యూస్)**



కలెక్టరేట్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మహిళలకు, ఆడబిడ్డల చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసిన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి 03న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.నేటి సమాజంలో ప్రతి సామాన్యుడికి , మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే ,అన్నారు సమాజ చైతన్యం విద్యా ద్వారా సాధ్యపడుతుందని మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయునిలగా అనేక రంగాల్లో చరిత్రపుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని వివరించారు. ఎందరో మహిళా మణులు విద్యా ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు.మహిళల చదువు, వారి అభ్యున్నతి, మహిళా టీచర్లు గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యాబోధన చెప్పవచ్చు అని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు.ఎంతోమంది త్యాగధనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. సమాజ చైతన్యంలో మహిళ యొక్క భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ మండల టెక్నికల్ అసిస్టెంట్ రామును విధుల నుండి తొలగింపు...

### ----జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి మదన్మోహన్

**రాయికల్ పట్టణం జనవరి03( రిపబ్లిక్ న్యూస్)**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాల్ని జిల్లా అదరపు గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి మదన్ మోహన్ జగిత్యాల జిల్లా రాయికల్ మండల ప్రజా పరిషత్ కార్యాయలము లో ప్రారంభించారు మండలంలోని 32 గ్రామాల్లో గత వారం రోజులుగా సామాజిక తనిఖీ బృందాలు ఉపాధి హామీ పథకం పనితీరు విధుల వినియోగంపై తనిఖీలు నిర్వహించి ప్రజావేదికలు నివేదికలను చదివి వినిపించారు ఈ తనిఖీల్లో పలు గ్రామాల్లో మాస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడం సంతకాలు లేకుండానే వేతనాలు చెల్లించడం వంటి లోపాలు బయటపడినట్లు తెలిపారు ఈ విషయంలో సంబంధిత పీల్డ్సిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు టెక్నికల్ అసిస్టెంట్లు కొంతమేరకు నిర్ణయించి నిర్లక్ష్యం



వహించినట్టు తనిఖీ బృందాలు గుర్తించాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయవలసిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లకు పంచాయతీ కార్యదర్శిపై ఉందన్నారు కూలీలకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాలని వేతనాలు చెల్లింపులు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు లేబర్ బడ్జెట్కు అనుగుణంగా పనులు నిర్వాహనకు స్పష్టమైన పదాకాన్ని ప్రణాళికలు రూపొందించుకోవాలని నర్సరీలో మొక్కల ఎంపిక పనులను తారీతగతిన పూర్తి చేయాలని ఆదేశించారు రికార్డుల నిర్వహణ సరిగా లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పై 19464రూపాయలు టెక్నికల్ అసిస్టెంట్లపై 8008 రూపాయలు కంప్యూటర్ ఆపరేటర్ పై 1898 రూపాయలు ఇంజనీరింగ్ కాన్సంట్ పై 500 రూపాయలు రిక్వెరీ ఫైన్ విధించినట్లు వెల్లడించారు పనులు కొలతలు తప్పులు చేసిన టెక్నికల్ అసిస్టెంట్ రామును విధుల నుంచి తొలగించినట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో అంబుడ్స్ పర్సన్ కృష్ణారెడ్డి ఎంపీడీవో బింగి చిరంజీవి డిఆర్డిఏ విజిలెన్స్ అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ రెడ్డి స్టేట్ రిసోర్స్ పర్సన్ దేవేందర్ ఎంపీ ఓ సుష్మ ఏపీఎం దివ్య పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## మండల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 03 రిపబ్లిక్ న్యూస్**

మండల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని పుంగనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సమీపతి కోరారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గాజుల రామ్మూర్తి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రానున్న సంక్రాంతి లోపు ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు చేరువేయడంలో అధికారులు ముందుండాలన్నారు. అధికారులు ప్రజలకు బాధ్యులుగా పనిచేసి మంచి పేరు తేవాలన్నారు జడ్పిటిసి దామోదర్ రాజు, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి తదితరులు పలు అంశాలపై అధికారులను అడిగి తెలుసుకుని వాటిని పూర్తిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంకా ఎంపీడీవో లీలా మాధవి, సర్పంచుల సంఘ అధ్యక్షుడు కృష్ణారెడ్డి,సింగల్ విండో చైర్మన్ పగడాల హరిప్రసాద్ రాయల్, వైస్ చైర్మన్ నరసింహులు, యాదవ్ అన్ని శాఖలకు చెందిన అధికారులు, సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

## చారాలలో ఘనంగా సాయిత్రిబాయి వేడుకలు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 03 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని చారాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు సాయిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని , ఉపాధ్యాయునీయురాలైన వసంత,స్రవంతి లకు దుశ్శాలువతో సత్కరించిన ఉపాధ్యాయులు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మట్లాడుతూ సాయిత్రిబాయి పూలే మరెవరో కాదు భారతీయ సంఘ సంస్కర్త మరియు భారతదేశపు మొట్టమొదటి తొలి మహిళా ఉపాధ్యాయురాలు అని,స్త్రీల విద్యా వ్యాప్తికి కృషి ప్రారంభించే నాటికి ఆమె వయస్సు 18 సంవత్సరాలు మాత్రమే అని మరియు వారి జీవిత కాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. ఆమె అధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను,అవమానాలను ఎదుర్కొంది అని వారిని ఆదర్శం గా తీసుకొని ఎంతో మంది మహిళా ఉపాధ్యాయులు ముందంజులో ఉండాలని ఆయన తెలిపారు.ఉపాధ్యాయుడు గణేష్ మాట్లాడుతూ అందరూ చదువుల తల్లి సరస్వతి అంటారు. ఐతే చదువుల తల్లి సరస్వతి కాదు సావిత్రిబాయి పూలే అని,ఈ రోజు ప్రతి మహిళ పురుషులతో పాటు ఉన్నత స్థాయిలో ఉన్నారంటే కారణం మాతా సావిత్రి బాయి పూలే నని ఆయన అన్నారు. కాబట్టి ఆవిడను ఆదర్శంగా తీసుకొని సమసమాజ స్థాపనకు మీరందరూ పాటుపడాలని వారు తెలియజేశారు.

## ఇటిక్యాలలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు పాలాభిషేకం




**రాయికల్ పట్టణం జనవరి03( రిపబ్లిక్ న్యూస్)**

తిరుమల తిరుపతి దేవస్థానం నిధుల నుండి 35 కోట్ల 19 లక్షలు కొండగట్టు ఆంజనేయస్వామి గుట్టపైన గదులు నిర్మాణానికి నిధులు విడుదల చేయిశీచిన ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చిత్రపటానికి జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల లొ పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఉప సర్పంచ్ నాగిరెడ్డి సాయి రెడ్డి మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు మజి ఎంపీపీ కాటి పెల్లి గంగారెడ్డి సురకంటి నాగిరెడ్డి రాజారెడ్డి మల్లయ్య కనపర్తి శ్రీనివాస్ ఆలయ చైర్మన్ కాట్లే రాజిరెడ్డి క్యాషియర్ రొట్టె శ్రీధర్ బయ్యని అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## పోగొట్టుకున్న సొత్తు లభ్యం

### - ఆంజనేయస్వామి మహిమగా విశేష



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 03 రిపబ్లిక్ న్యూస్** ఇంట్లో దొంగలించబడ్డ సొత్తు లభ్యం కాగా ఆంజనేయ స్వామి మహిమ గా భావించి స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు టిటిడి రాజనాల బండ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ కథనం మేరకు... చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ గాజులవారిపల్లికి చెందిన గిరిబాబు ఇంట్లో గత నెల 10న 70 గ్రాములు బంగారాన్ని చోరీ చేశారు.ఈ విషయమై చుట్టుపక్కల విచారించిన ఫలితం లేకపోవడంతో రాజనాల బండను ఆశ్రయించారు అనుమానితులను బండకు పిలిపించి విచారించారు. మరొక వారానికి వాయిదా వేయడంతో వెళ్లారు ఈ క్రమంలో నేడు ప్రమాణం చేయాల్సి ఉంది కాగా గుర్తు తెలియని వ్యక్తులు 70 గ్రాముల బంగారాన్ని గిరిబాబు ఇంటిముందు వేసి వెళ్ళిపోయారు.గుర్తించిన గిరిబాబు కుటుంబ సభ్యులు రాజనాల బండ మహిమతోనే తనకు సొత్తు లభించిందని బండపై గల ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

ప్రజా రిపబ్లిక్



# తుమ్మలూరు గ్రామంలో రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను
# రైతులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గిత్త.జయసూర్య





**పాములపాడు జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-**
పాములపాడు మండలంలోని, తుమ్మలూరు గ్రామంలో, గ్రామ 2వ సచివాలయము నందు నిర్వహించిన రాజముద్రతో నూతన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య పాల్గొని, ప్రభుత్వ అధికారులతో, నాయకులతో కలిసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ వైసీపీ హయాంలో జగన్ బొమ్మతో భూమి హక్కు పత్రాలు, సర్వే రాళ్ళు ఉండటం రీ సర్వే కూడా తప్పుల తడకగా ఉండటంతో రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేసారు. తాము అధికారంలోకి వస్తే రీసర్వే తప్పులను సరిదిద్ది, ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారనీ, ఆ హామీని ఇప్పుడు నెరవేర్చుతున్నాం అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు గ్రామస్థాయి లబ్ధిదారులకు చేరాలన్నదే మా నిరంతర కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్- పఠాన్ బాబు, ఎస్సై- పి.తిరుపాలు, రీ సర్వే డిటి-వి.సుప్రియా, ఆర్ఐ- డి.ఖాజాబి, గ్రామ సర్పంచ్- వి.వరప్రసాద్, ఈఓఆర్డి- ఎం.సులోచన, వీఆర్వో హుస్సేన్ సాహెబ్, తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, చెల్లె.హరినాథ రెడ్డి, రామకృష్ణ, ఏసేపు, ఇబ్రహీం, అలిసాహెబ్, వెంకటస్వామి, ఎమ్మెల్యే గవర్నమెంట్ పిఏ- రవీంద్ర, మాంద్ర శివానందరెడ్డి పిఏ- మద్దిలేటి, మండల నాయకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## అమరావతిలో మంత్రులు, ఐఎఎస్, జడ్జిల నివాసాలు
### పూర్తి కావచ్చాయని ప్రకటించిన మంత్రి నారాయణ

అమరావతి, **జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-** అమరావతి క్యాపిటల్ సిటీలో నిర్మిస్తున్న రాష్ట్ర మంత్రులు, ఐఏఎస్ అధికారులు, జడ్జిల నివాస భవనాలపై మంత్రి నారాయణ కీలక ప్రకటన చేశారు. నివాస భవనాల పనులు ఈ ఏప్రిల్‌లో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయనున్నట్లు తెలిపారు. అమరావతిలో మొత్తం 4,026 భవనాలు, ప్లాట్లు నిర్మించబడుతున్నాయని చెప్పారు. వీటిలో 186 బంగ్లాలు ఉండగా, మిగతా 3,850 భవనాలు అపార్ట్‌మెంట్ మోడల్లో నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది వర్షాలు ఎక్కువగా రావడం వల్ల కొన్ని పనులు ఆలస్యం అయ్యాయని, అయితే ఇప్పుడు అన్ని నిర్మాణాలను పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. మంత్రుల బంగ్లాలు చాలా వరకు పూర్తయ్యాయన్నారు. జడ్జీల బంగ్లాల్లో బ్రిక్ వర్క్, ప్లాస్టింగ్ తుద దశకు చేరిందని.. అఖిల భారత సర్వీసు అధికారుల టవర్స్ కూడా తుది దశకు చేరాయని చెప్పారు. 500 నివాస సముదాయాలను మినహా, మిగతా భవనాలు మార్చి ముగింపు వరకు
పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అన్ని భవనాలు పూర్తైన తర్వాత జీఏడీకి హ్యాండ్ ఓవర్ చేస్తామని.. వారు కేటాయిస్తారని మంత్రి తెలిపారు. అలాగే అమరావతి సీడ్ యాక్సిస్ రోడ్ కోసం భూసేకరణ నోటిఫికేషన్ వచ్చే బుధవారం (జనవరి 7) ఇవ్వనున్నట్లు చెప్పారు. ఇంకా 4.5 ఎకరాలు భూమి రావాల్సి ఉందని, ఇందులో 2 ఎకరాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

## అనంతలో ఘోర రోడ్డు ప్రమాదం
### రెండు వాహనాలు ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి

అనంతపురం, **జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-** అతివేగం ఇద్దరిని బలిగొంది. మడకశిర మండలంలోని అగ్రంపల్లి సమీపాన గురువారం అర్ధరాత్రి ఎన్‌హెచ్ 544 ఈ జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో అతివేగంతో ఢీకొట్టడంతో డ్రైవర్లు మహమ్మద్ రఫిక్ (32), రఘురామ్(19) దుర్మరణం చెందారు. రెండువాహనాలు నుజ్జయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మడకశిర పట్టణంలోని వడ్రపాళ్యం ప్రాంతానికి చెందిన రఘురామ్ బొలెరో వాహనంలో గుడిబండ సంత నుంచి హిందూపురానికి పశువులను తీసుకెళ్లాడు.
అక్కడ దించేసి తిరుగు ప్రయాణమయ్యాడు. కర్ణాటకలోని శివమొగ్గకు చెందిన మహమ్మద్ రఫిక్ వ్యాన్‌లో పెనుకొండ సమీపంలోని కియ పరిశ్రమకు సంబంధించిన సామగ్రిని పుణెకి తీసుకెళ్లాడు. అక్కడ దించేసి కియకి తిరిగి వస్తున్నాడు. అగ్రంపల్లి వద్ద జాతీయ రహదారిపై వ్యాన్‌ను బొలెరో వాహనం అతివేగంతో ఎదురుగా వెళ్లి ఢీకొంది. ఇరు వాహనాల డ్రైవర్లు అక్కడికక్కడే మృతిచెందారు. బొలెరో వాహనంలోని భువనేశ్వర్ ప్రమాదం నుంచి బయటపడ్డాడు. రఘురామ్ తండ్రి శివానంద్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రఘురామ్‌కు వివాహం కాలేదు. మహమ్మద్ రఫిక్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

------

## ఆర్టీసీ డ్రైవర్ గా రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న అల్మాయిపేట గ్రామ నివాసి దండు మొగులయ్య



**ఆందోల్ ప్రతినిధి జనవరి 3 ( రిపబ్లిక్ న్యూస్)** సంగారెడ్డి ఆందోల్ మండలం అల్మాయిపేట గ్రామస్తుడైన దండు మొగులయ్య ఇటీవల ఆర్టీసీ డ్రైవర్ గా ఆయన చేసిన పనికి సంగారెడ్డి జిల్లాలో ఉత్తమ డ్రైవర్ గా గుర్తింపు తెచ్చుకొని అదే మాదిరిగా ఆయన యొక్క ఆర్టీసీ సేవలను రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం గుర్తించి రాష్ట్రస్థాయి ఉత్తమ డ్రైవర్ గా గుర్తించినందుకు మా గ్రామ ప్రజలు చాలా సంతోషంగా ఆర్టీసీ యాజమాన్యంను గుర్తిస్తూ మా గ్రామానికి ఈ యొక్క గుర్తింపు తేవడాన్ని గ్రామ ప్రజలు గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా సేవలందించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి మైసగొల్ల రమేష్ ఎర్రరం వెంకటేష్ గ్రామ యూత్ అధ్యక్షుడు రాజు మల్లేశం ప్రభు దేవయ్య నరేష్ బుడ్డు కుమ్మరి సాయి బుడ్డోల్ల వసంత్ పొట్టి పల్లి మొగులయ్య రాజన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు

## ఇటిక్యాల మోడల్ స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు




**రాయికల్ పట్టణం జనవరి 03( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల్ మోడల్ స్కూల్ నందు సావిత్రి బాపులే 195వ జయంతి పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించి మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పూదరి నరసయ్య మాట్లాడుతూ గతంలో మహిళలు ఎదుర్కొన్న సమస్యలు ,బాల్య వివాహల మీద సావిత్రి బాపూలే ఎంతో పోరాటం చేసి, సమాజంలో బాలికలు ,మహిళలు అందరితో పాటు సమానంగా విద్య ఉద్యోగ అవకాశాలు పొందాలని కృషి చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు




# వాగ్వాదాలతో ముగిసిన సర్వసభ్య సమావేశం
## తెదేపా వైకాపా సభ్యుల మధ్య తీవ్ర ఘర్షణ

**అనంతపురము జెడ్పీ, జనవరి 03,( రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షతన శనివారం అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో తెదేపా వైకాపా సభ్యుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ సర్వసభ్య సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురము జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, శివరామిరెడ్డి, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు కేశవరెడ్డి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, పలువురు జడ్పిటిసిలు, ఎంపీపీలు, జడ్పీ సీఈవో శివశంకర్, ఉమ్మడి జిల్లాల ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ముందుగా మహిళలను విద్యావంతులను చేయడానికి సమాజ కట్టుబాట్లను కాదని సాహసం చేసి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పేరు పొందిన సావిత్రిబాయి పూలే గారి జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఉన్న సావిత్రిబాయి పూలే విగ్రహానికి సర్వ సభ్య సమావేశ ప్రారంభానికి ముందు వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన 15వ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన అంశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. 2634 కోట్ల రూపాయల జేజేఎం పనులకు ప్రతిపాదనలు ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని,కూటమి ప్రభుత్వం కేంద్ర సహకారం సమన్వయంతో నిధులు మంజూరుతో పనులు వేగవంతం చేశామని తెలిపారు. అనంతపురం ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వివరిస్తూ జేజేఎం కింద పనులకు 2019- 2024 సం.లో 29 కోట్ల రూపాయలను వెచ్చించడం జరిగిందని, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఇప్పటికే సుమారు 72 కోట్లు వెచ్చించి మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. సత్యసాయి త్రాగునీటి కొరకు పలువురు సభ్యులు కోరగా, పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. 2634 కోట్ల రూపాయల జేజేఎం పనులకు ప్రతిపాదనలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందని అధికారులు తెలిపారు.






జిల్లా పరిషత్ సాధారణ నిధులు 6 కోట్లు మంజూరు అయినా కూడా సభ్యుల వేతనాలు 5 నెలల మాత్రమే చెల్లించడంపై పరిశీలించి మిగిలిన పెండింగ్ వేతనాలు త్వరగా చెల్లించాలని ఎంపీ తెలిపారు. క్లాప్ మిత్ర, పారిశుధ్య కార్మికులకు పెండింగ్ వేతనాలు సిఎఫ్ఎంఎస్ లో ఉన్న వాటిని త్వరితగతిన చెల్లింపు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. సన్న బియ్యంతో రుచికరమైన భోజనంఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఎంతో నాణ్యమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం మంత్రి లోకేష్ గారి సారథ్యంలో అమలు చేస్తున్నారని, విద్యార్థులకు సకాలంలో యూనిఫాం, బుక్స్ కిట్ అన్ని ఇస్తున్నారని విద్యావ్యవస్థకు ప్రాధాన్యత గా అన్ని కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, సన్న బియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నారని, కానీ అనంతపురం జిల్లాలో బడి భోజనంలో కోడి గుడ్డు పంపిణీ అస్తవ్యస్థంగా ఉందని అధికారులు పర్యవేక్షించాలని కోరగా, కలెక్టర్ మాట్లాడుతూ సదరు అంశంపై వేరే శాఖల అధికారులతో త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసి విచారణ జరిపించి సక్రమంగా అమలుకు పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్దతు ధర కల్పించాలి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, పలువురు జడ్పీటీసీలు పలు అంశాలపై లేవనెత్తిన ప్రశ్నలకు సంబంధిత అధికారులు వివరణ ఇచ్చారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ జిల్లాలోని ఎన్టీఆర్ వైద్య సేవలు నెట్వర్క్ ఆసుపత్రుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా అన్ని ఆసుపత్రుల్లో, ముఖ్య కార్యాలయాల్లో ప్రదర్శించాలని



సూచించారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను చాలా తొలగించారని, కొత్త పెన్షన్లు ఎప్పుడు ఇస్తారు అని ప్రశ్నించగా, సంబంధిత అధికారులు, కలెక్టర్ వివరిస్తూ కొత్త పెన్షన్ల కోసం పీజీఆర్ఎస్ లో, కార్యాలయానికి అందినవి అన్ని కలిపి సుమారు 7800 ఉన్నాయని, ప్రభుత్వం నుండి కొత్త వాటిని రిలీజ్ చేసిన వెంటనే పంపిణీ చేస్తామని, ఇప్పటి వరకు నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 7237 పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని, పెన్షన్ తీసుకుంటూ చనిపోయిన వారికి సంబంధించి వారి కుటుంబంలో స్పౌజ్ నకు మరుసటి నెలలోనే పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. తప్పుడు మెడికల్ ధృవ పత్రాలు సమర్పించి పెన్షన్ పొందుతున్నవాటి ఆరోపణలపై వెరిఫై చేసిన వాటిని రీ వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందని, అర్హులైన వారి పెన్షన్లు ఎవ్వరివి తొలగించలేదని, ఇప్పటి వరకు ఎవరి పెన్షన్ కూడా తొలగించలేదని తెలిపారు. సంక్షేమ హాస్టళ్ళలో కేజీబీవిలలో మరింత ఎక్కువ మందికి ప్రవేశం కల్పించేలా ప్రతిపాదన పంపి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ సూచించారు. కంది పంటకు, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర కల్పించాలని కోరగా, అధికారులు వివరిస్తూ ఈ క్రాప్ కింద నమోదుకి రైతులకు అన్ని విధాలుగా డిపార్ట్మెంట్ సహకారం అందించి కంది కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని తెలుపుతూ, రైతు నష్టపోకుండా మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. పిహెచ్సి, సిహెచ్సీ ఆసుపత్రుల్లో కుక్క కాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలని, డెంటల్ సేవలు, పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ వైస్ చైర్ పర్సన్ నాగరత్నమ్మ, పలువురు సభ్యులు కోరారు. పాఠశాలలో అదనపు గదుల నిర్మాణంపలువురు జడ్పీటీసీలు మాట్లాడుతూ జిల్లాలో 108 అంబులెన్సు సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ ఉపాధి హామీ పథకం పెండింగ్ వేతనాలు, కదిరి ట్రైబల్ పాఠశాలలో సక్రమంగా నిర్వహణ లేకపోవడంపై చర్యలు, పరిగి మండలంలో చెరువులు ఎండిన నేపథ్యంలో నీటి కేటాయింపు చేయాలని, విడపనకల్లు మండలం డోనేకల్లు గ్రామం నందు నెలకొనిఉన్న త్రాగునీటి సమస్య, బ్రహ్మసముద్రం కేజీబీవి పాఠశాల నందు డ్రైనేజీ సమస్య, కక్కలపల్లి కాలనీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం, లోవోల్టేజి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం తదితర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరగా అధికారులు వివరిస్తూ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు, జడ్పీటీసీలు, ఉమ్మడి అనంతపురము జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పులులతోనే అడవులకు మనుగడ !

**జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-**
పర్యావరణానికి పులులకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని



దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.

## ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు బాసట
### అదనంగా 4వేల ప్రోత్సాహం ఇవ్వాలన్న మాధవ్


విజయవాడ, **జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-**
ప్రకృతి వ్యవసాయం చేసే వారికి అదనంగా రూ.4 వేలు ప్రోత్సాహకాలు ఇవ్వాలని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. విజయవాడలో శనివారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై సహజ రైతు సదస్సు జరిగింది. ఈ సందర్భంగా సేంద్రీయ వ్యవసాయ విధానంతో మంచి దిగుబడి సాధించిన అన్నదాతలను మాధవ్ సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడారు మాధవ్. ప్రకృతి వ్యవసాయం చేసే వారి ఇబ్బందులు, కొత్త పద్ధతులు, ఆదర్శవంతమైన సాగుచేసే వారితో నేడు ఈ సదస్సు ఏర్పాటు చేశామని వెల్లడించారు పీవీఎన్ మాధవ్.ప్రకృతి వ్యవసాయ విధానం ద్వారా విజయవంతమైన రైతన్నల అభిప్రాయాలు, అనుభవాలు వివరించారని అన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్దంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు.



జాతీయ, ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయంపై అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఫసల్ భీమా, రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ ఇచ్చేలా భరోసా ఇచ్చారని వెల్లడించారు. ప్రకృతి వ్యవసాయం చేసే వారిని అన్నివిధాలా ప్రోత్సహించాలని సూచించారు. దేశంలో ముప్పై శాతం మంది ప్రకృతి వ్యవసాయం రావాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. ఆర్థిక స్వావలంబన కావాలంటే ప్రకృతి వ్యవసాయ విధానమే మార్గమని చెప్పుకొచ్చారు పీవీఎన్ మాధవ్. ఇతర దేశాలపై ఆధారపడి యూరియా, పురుగు మందులు కొనే విధానం ఆగిపోవాలని సూచించారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని కోరారు. రైతు బజార్లలో కొన్ని స్టాల్స్‌ను పెడుతున్నారని వివరించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వచ్చిన ఉత్పత్తులతో ప్రత్యేకంగా సంతలు, రైతు బజార్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. కేంద్రం అమలు చేసే పథకాల గురించి అందరూ తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని కోరారు. ఈరోజు సదస్సులో చేసిన తీర్మానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివరిస్తామని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించాలని పీవీఎన్ మాధవ్ సూచించారు.

## అంతర్వేది రథ శకలాల నిమజ్జనం
### మరోమారు వాయిదా వేసిన దేవాదాయశాఖ

అమరావతి **జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-**
: బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి రథ శకలాల నిమజ్జన కార్యక్రమం వాయిదా పడింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి రథం దహనమైన సంగతి తెలిసిందే. ఆ రథం స్థానంలో కొత్త రథాన్ని అంతర్వేది దేవస్థానం ఏర్పాటు చేసింది. పాత రథాన్ని ఆగమశాస్త్ర విధానాలు, నిబంధనలకు లోబడి నిమజ్జనం చేసే కార్యక్రమంపై ఇటీవలే దేవాదాయ శాఖ కార్యాచరణ ప్రకటించింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు రథ శకలాల నిమజ్జనం చేయాల్సి ఉంది. అయితే ఈ కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ ప్రకటించింది. ఆగమశాస్త్ర నిబంధనలు, మూహూర్తాలపై చర్చించిన అనంతరం దేవాదాయ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. మరింత విస్తృత చర్చల అనంతరం... పూర్తి స్థాయి ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం అభిప్రాయాలు సేకరించి రథ శకలాలను నిమజ్జనం చేయాలని నిర్ణయించింది. భక్తుల మనోభావాల నేపథ్యంలో నిమజ్జన పక్రియను మరో ముహూర్తంలో అత్యంత శాస్త్రబద్దంగా జరపాలని దేవస్థానం, దేవాదాయ శాఖ అధికారులు భావిస్తున్నారు.



--------------------

## ఎన్నికలకు ముందే మహాయతి దూకుడు
### పురపోరులో 68 స్థానాలు చిక్కించుకున్న కూటమి

ముంబై, **జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-**
మహారాష్ట్ర పురపోరులో.. అధికార ప్రభుత్వం విజయకేతనం ఎగురవేసింది. పోలింగ్‌కు ముందే భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో ఈ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ పక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలిగారు. దీంతో పలు స్థానాల్లో పోటీ లేకుండానే విజయం లభించింది. ఇందులో భాజపా 44, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ రెండు స్థానాలు గెలుచుకున్నాయి. ఈ ఏకగ్రీవ విజయాలపై అధికార ప్రభుత్వం ఆనందం వ్యక్తంచేసింది. ఈ విజయాలపై శివసేన పార్టీ (ఉద్ధవ్ ఠాక్రే) స్పందిస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించడం, లంచం ఇవ్వడంతో ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించింది. ఇక, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి.

-----------

## తెలుగు మహాసభలకు అంకురార్పణ

**శ్రీనివాస కళ్యాణంతో కార్యక్రమానికి శ్రీకారం**

గుంటూరు, **జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-**: మూడవ ప్రపంచ తెలుగు మహాసభలకు అంకురార్పణ జరిగింది. శనివారం ఉదయం శ్రీనివాస కల్యాణ కార్యక్రమంతో తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పాల్గొన్నారు. ఇక నేటి నుంచి ఈనెల 5 వరకు మూడో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో గుంటూరు శివారులోని శ్రీసత్యసాయి ఆధ్యాత్మిక కేంద్రంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతు న్నాయి. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా పలువురికి పురస్కారాలను అందజేయనున్నారు. ఐదు సువిశాల వేదికల్లో ప్రపంచ తెలుగు మహాసభల కార్యక్రమాలు జరుగనున్నాయి. ప్రపంచ తెలుగు మహాసభలకు గవర్నర్ కంభంపాటి హరిబాబు హాజరుకానున్నారు. ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల్లో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ పాల్గొననున్నారు. ప్రపంచ తెలుగు మహాసభలకు ఒక దేశాధ్యక్షుడు రావడం ఇదే ప్రథమం. ఇక సోమవారం నాడు జరిగే మహాసభల్లో సీఎం చంద్రబాబు నాయుడు,మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పాల్గొననున్నారు. ప్రముఖుల హాజరుతో ప్రపంచ తెలుగు మహాసభలు మరింత వైభవంగా సాగనున్నాయి.

----------------

## బంగ్లాలో ఆగని దాడులు
### వరుస దాడుల్లో హిందువుల హతం -తాజాగా మరో హిందూ వ్యాపారి మృతి

ఢాకా, **జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-**: బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యాడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు.బంగ్లాదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు. అనంతరం బజేంద్ర బిశ్వాస్ అనే మరో వ్యక్తిని సహోద్యోగి కాల్చి చంపాడు. ఆ తర్వాత ఖోకన్‌పై దాడి జరగ్గా.. ఆయన తాజాగా మరణించాడు.

## భయపెడుతున్న మధుమేహం..
## దేశంలో తగ్గుతున్న చక్కెర వినియోగం!

**జనవరి 3 రిపబ్లిక్ న్యూస్:-**
భారతీయుల ఆహారపు అలవాట్లలో కీలక మార్పు చోటుచేసుకుంటోంది. ఒకప్పుడు ఏటా 4 శాతానికి పైగా పెరిగే చక్కెర వినియోగం ఇప్పుడు గణనీయంగా మందగించిందని పరిశ్రమ వర్గాలు వెల్లడించాయి. 2024-25లో 28.1 మిలియన్ టన్నులుగా ఉన్న వినియోగం, 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్వల్పంగా పెరిగి 28.5 మిలియన్ టన్నులకు చేరుకోవచ్చని ఇండియన్ షుగర్ అండ్ బయో-ఎనర్జీ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎస్ఎంఏ) అంచనా వేసింది. 2023-24లో నమోదైన 29 మిలియన్ టన్నుల వినియోగం కంటే ఇది తక్కువ కావడం గమనార్హం.దేశంలో ప్రస్తుతం 10 కోట్ల మంది మధుమేహ వ్యాధిగ్రస్తులు, మరో 13.6 కోట్ల మంది ప్రీ-డయాబెటిక్ దశలో ఉండటం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. టైప్-2 డయాబెటిస్, గుండె



జబ్బులు, ఊబకాయం వంటి ముప్పుల నుంచి తప్పించుకోవడానికి యువత చక్కెర వినియోగాన్ని తగ్గిస్తున్నారు. సాదా చక్కెరకు బదులుగా స్టెవియా వంటి కృత్రిమ తీపి పదార్థాలతో పాటు సహజసిద్ధమైన బెల్లం, ఖర్జూరం, పండ్ల నుంచి వచ్చే చక్కెరను ప్రత్యామ్నాయంగా వాడుతున్నారు. అయితే, కృత్రిమ తీపి పదార్థాలను అతిగా వాడటం వల్ల క్యాన్సర్ వంటి ఇతర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.మరోవైపు, దేశంలో చక్కెర ఉత్పత్తి మాత్రం గణనీయంగా పెరగనుంది. అనుకూల వర్షపాతం కారణంగా 2025-26 సీజన్‌లో ఉత్పత్తి 30.95 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనా. ఒకవైపు వినియోగం తగ్గుతుండటం, మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెజిల్ చక్కెర ధరలతో పోటీ పడలేక ఎగుమతులు మందగించడం పరిశ్రమను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో, అదనపు నిల్వలను సమతుల్యం చేయడానికి ఇథనాల్ ఉత్పత్తిపై పాత విధానాలను పునరుద్ధరించాలని చక్కెర మిల్లుల యాజమాన్యాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి.

# మన శంకరవరప్రసాద్ గారు పోస్టర్ విడుదల




మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నచిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు'. సంక్రాంతికి వస్తున్నాం వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మెగాస్టార్ చిరంజీవి, నయనతార ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో వరుసగా ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్. ఇప్పటికే పాటలను విడుదల చేసిన చిత్రయూనిట్.. జనవరి 4న ట్రైలర్‌ను విడుదల చేయబోతున్నట్లు ప్రకటించింది. అయితే తాజాగా ఈ సినిమా విడుదలకు ఇంకా 9 రోజులు ఉందని తెలుపుతూ కౌంట్‌డౌన్ పోస్టర్‌ను పంచుకుంది. ఈ పోస్టర్‌లో చిరంజీవితో పాటు అమృతం ఫేమ్ హర్షవర్ధన్, హీరోయిన్ కేథరిన్, అభినవ్ గోమఠం ఉన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ, ఇప్పటికే కొత్త సినిమాలకు సంబంధించి పోస్టర్లు విడుదలయ్యాయి. ఆ పరంపర ఇంకా కొనసాగుతోంది. తాజాగా వివిధ సినిమాలకు సంబంధించి పోస్టర్లను ఆయా చిత్ర బృందాలు పంచుకున్నాయి. ఇందులో హర్షవర్ధన్, కేథరిన్, అభినవ గోమఠం తదితరులు చిరంజీవి వెనక నిలబడి ఉన్నారు. మరోవైపు ఓవర్సీస్‌లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. యూఎస్‌లో ఇప్పటికే 5వేలకు పైగా టికెట్లు విక్రయమయ్యాయి. సినిమా విడుదలకు 9 రోజుల సమయం మాత్రమే ఉండటంతో ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలు చేయనున్నారు. జనవరి 3న రాజమహేంద్రవరంలో మొదలయ్యే ప్రచారం తిరుపతి, నెల్లూరు, విశాఖ, హైదరాబాద్, తాడేపల్లిగూడెం, అనంతపురం, వరంగల్, బెంగళూరుల్లో జరగనుంది. వీటిలోని కొన్ని వేదికల్లో చిరంజీవి పాల్గొంటారని సమాచారం. తిరుపతిలో ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. దీని రన్‌టైమ్ 2 నిమిషాల 30 సెకన్లుగా అనిల్ రావిపూడి తెలిపారు.

# నటనపై ఆసక్తి లేదన్న దర్శకుడు

## అలాంటి గ్రాప్‌లో పడనన్న అనిల్ రావిపూడి

ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలు కావాలనుకుని ఇండస్ట్రీకి వచ్చి దర్శకులుగా స్థిరపడినవారు ఉన్నట్లే, దర్శకత్వ రంగంలోకి వచ్చి హీరోలుగా మారిన ఉదాహరణలూ ఉన్నాయి. నాని, రాజ్ తరుణ్ లాంటి వారు అసిస్టెంట్ డైరెక్టర్లుగా పని చేసి తర్వాత హీరోలుగా సక్సెస్ సాధించారు. మరోవైపు కొందరు సక్సెస్‌ఫుల్ దర్శకులు కూడా హీరోగా మారాలని ప్రయత్నించి ఆశించిన ఫలితాలు అందుకోలేకపోయిన సందర్భాలున్నాయి. ఈ నేపథ్యంలో టాలీవుడ్‌లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి హీరోగా మారతారా? అన్న ప్రశ్న తరచూ సోషల్ మీడియాలో వినిపిస్తోంది. ఆయన స్టేజ్‌పై మాట్లాడే తీరు, కామెడీ టైమింగ్, మాస్ పల్స్ చూసి 'హీరో మెటీరియల్' అంటూ అభిమానులు కామెంట్స్ చేయడం కొత్త కాదు. అయితే ఈ విషయంపై అనిల్ రావిపూడి ఇచ్చిన సమాధానం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. హీరోగా సినిమా చేయొచ్చుకదా అని అడిగినప్పుడు అనిల్ రావిపూడి చాలా మెచ్యూర్డ్‌గా స్పందించారు. మనమొక క్రాఫ్ట్‌లో టాప్‌లో ఉన్నప్పుడు పక్కదారి పట్టించడానికి ఇలాంటి ప్రలోభాలు వస్తాయి. వాటికి లొంగితే ఇప్పటికే ఉన్న కెరీర్‌కే ప్రమాదం. అందుకే ఆ ట్రాప్‌లో నేను పడను. నాకు హీరోగా మారాలనే ఉద్దేశం ఏమాత్రం లేదు. డైరెక్షన్‌పైనే పూర్తి దృష్టి పెడతాను అని ఆయన స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తుంది. టాలీవుడ్‌లో దర్శకుడు రాజమౌళి తర్వాత ఫెయిల్యూర్ లేని ట్రాక్ రికార్డ్ ఉన్న డైరెక్టర్‌గా అనిల్ రావిపూడికి మంచి పేరు ఉంది. ఆ రికార్డును కాపాడుకోవడమే తన ప్రధాన లక్ష్యమని, నటన వైపు వెళ్లి ఫోకస్ డైవర్ట్ చేయాలనే ఆలోచన తనకు లేదని ఆయన మరోసారి క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం అనిల్ రావిపూడి పూర్తిగా మెగాస్టార్ చిరంజీవితో తెరకెక్కిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' సినిమాపైనే దృష్టి పెట్టారు.



# రజనీతో కమల్ మూవీ

## డైరెక్టర్‌గా శిబి చక్రవర్తి



అగ్ర కథానాయకుడు రజనీకాంత్ 173వ చిత్రానికి సంబంధించి బిగ్ అప్‌డేట్ వచ్చింది. ప్రముఖ నటుడు కమల్ హాసన్ నిర్మాణ సారథ్యంలో రానున్న ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలు చేపట్టే అవకాశం యువ డైరెక్టర్ శిబి చక్రవర్తికి లభించింది. ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడిస్తూ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ శనివారం ఓ ఫొటోను షేర్ చేసింది. 'ప్రతి హీరోకు ఓ ఫ్యామిలీ ఉంటుంది' అని రాసుకొచ్చింది. కమల్ సొంత నిర్మాణసంస్థ రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ పతాకంపై ఈ సినిమాను తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి అనిరుధ్ స్వరాలు సమకూరుస్తున్నారు. 2027 సంక్రాంతికి ఈ మూవీని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.అంతకుముందు ఈ సినిమాకు సుందర్.సి దర్శకత్వం వహిస్తున్నట్లు ప్రకటన వెలువడింది. అయితే, అనుకోని కారణాల వల్ల దర్శకత్వ బాధ్యతల నుంచి సుందర్ వైదొలిగారు. దీంతో కొత్త డైరెక్టర్ ఎవరై ఉంటారా? అని ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలోనే రజనీని డైరెక్ట్ చేసే అవకాశం శిబి చక్రవర్తికి లభించింది. ఈ యువ దర్శకుడు 2022లో తీసిన డాన్ తమిళ మూవీ బాక్సాఫీసు వద్ద మంచి విజయాన్ని అందుకుంది.

------



# బాక్సాఫీస్ వసూళ్లతో నాకేం పని!

బాక్సాఫీస్ వసూళ్లతో నాకేం పని!సినిమా సక్సెస్ అయితే? అందులో అందరూ భాగస్వాములవుతారు. సక్సెస్ లో ఎవరికివారు తమ పాత్రే కీలకమంటారు. ముఖ్యంగా ఈ రకమైన చర్చ దర్శక, హీరోల మధ్య కొంత కాలం క్రితం ఉండేది. ఇప్పుడా బాధ్యత చాలా వరకూ దర్శకుడే తీసుకుంటున్నాడు. కొంత మంది హీరోలు కూడా స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ వైఫల్యం గురించి కూడా ఓపెన్ అవుతున్నారు. సక్సెస్ అయినా? ఫెయిలైనా ఇందులోకి ఇన్వాల్వ్ కానిది ఎవరు? అంటే హీరోయిన్లు..సినిమాలో ఇతర నటీనటులు. సినిమా హిట్ అయితే అందరితో పాటు తమకి పేరొస్తుంది.లేకపోతే లేదు అని లైట్ తీసుకునే వాళ్లు కొందరుండగా? మరికొంత మంది అంతే బాధ్యతగానూ ఉంటారు. సక్సెస్..ఫెయిల్యూర్ ని ఓ ఒత్తిడిగా భావిస్తుంటారు. తాజాగా ఈ విషయంపై బాలీవుడ్ నటి కృతిసనన్ కూడా ఓపెన్ అయింది. తాను ఎలాంటి కథ ఎంపిక చేసుకున్నా? ఒకదాని కొకటి భిన్నంగా ఉండాలనే కోరుకుంటానంది. నటించిన అన్ని సినిమాలు అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించాలని ఆశించకూడదంది. ఏ సినిమా నచ్చుతుందో? ఏ సినిమా నచ్చదో అంచనా వేయడం అంత సులభం కాదంది. తనకు నచ్చిన సినిమా తన పక్క సీట్లో కూర్చున్న మరొకరికి నచ్చకపోవచ్చు.సినిమా ఫలితాలు..బాక్సాఫీస్ ఫలితాల గురించి అయితే ఆసలే ఆలోచించనంది. ఏ సినిమాకు కమిట్ అయినా నిజాయితీగా పనిచేసి బయటకు రావడం తప్ప! మిగతా ఏ విషయాలు కూడా పట్టించుకోనంది. వాటిని అనవసరమైన విషయాలగానే పరిగణిస్తానంది. సినిమాలో తన పాత్ర ఎంత వరకూ అన్నది ముందే డిసైడ్ అయిపోతుందట. ఆ ప్రకారమే తాను ముందుకెళ్తానంది. అనవసరంగా దర్శక, నిర్మాతలతో పూసుకోవడం వంటి పనులు నచ్చవంది. చేసిన పని నిజాయతీగా పనిచేసి బయటకు వచ్చేయడంతో సరి. బాక్సాఫీస్ వద్ద సినిమా ప్రభావం చూపాలంటే ఎన్నో అంశాలుంటాయంది.అవన్నీ దర్శకుడి మీద..అతడి పనితనంపై ఆధారపడి ఉంటాయి. వాటిలో నటులు ఎలా భాగమవుతారంది. కాబట్టి వాటి గురించి ఎంత మాత్రం టెన్షన్ తీసుకోనంది. ఎంత పెద్ద సినిమా రిలీజ్ అయినా ఏ మాత్రం ఒత్తిడికి గురికా నంది. తాను ఏ సినిమాకు పని చేసినా కేవలం పాత్రలో ప్రయాణాన్ని మాత్రమే ఆస్వాదిస్తానంది. ఈ బ్యూటీ గత ఏడాది నవంబర్ లో రిలీజ్ అయిన 'తేరే ఇష్క్ మే' తో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద 150 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. 'దో పత్తి' తో నిర్మాత గానూ ప్రయాణం మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. కానీ తొలి సినిమా ఆశించిన ఫలితాలు సాధించలేదు. నటిగా అదే ఏడాది 'క్రూ'తో కూడా మరో భారీ విజయాన్నే అందుకుంది. ప్రస్తుతం 'కాక్ టెయిల్ 2' లో నటిస్తోంది.




# అఖిల్ అక్కినేని 'లెనిన్' మూవీలో 'భారతి'గా భాగ్యశ్రీ బోర్సే...




అక్కినేని అఖిల్ హీరోగా, మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ కీలకమైన అప్డేట్ ఇచ్చారు. ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆమె 'భారతి' అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించారు.నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ పోస్టర్‌ను పంచుకుంది. "లెనిన్ ప్రేమ.. భారతిని పరిచయం చేస్తున్నాం" అనే క్యాప్షన్‌తో పోస్టర్‌ను రిలీజ్ చేసింది. అంతేకాకుండా, సినిమా నుంచి మొదటి సింగిల్‌ను జనవరి 5న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ పోస్టర్ ద్వారా 2026 వేసవిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది.నిజానికి ఈ సినిమాలో కథానాయికగా మొదట శ్రీలీలను ఎంపిక చేశారు. అయితే, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారు. ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నారు. గతంలో అఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను భారీగా పెంచింది.'యుద్ధం కంటే హింసాత్మకమైనది ప్రేమలో లేదు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి అక్కినేని నాగార్జున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, నవీన్ కుమార్ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిల కాంబో

## గాంధీ టాక్స్ ..మూకీ డ్రామా



భారతీయ చలనచిత్ర తెరపై దశాబ్దాల తర్వాత మళ్ళీ ఒక అద్భుత ప్రయోగం ఆవిష్కృతం కాబోతోంది. అప్పట్లో కమల్ హాసన్ నటించిన 'పుష్పక విమానం' వంటి మూకీ సినిమా ప్రేక్షకులను ఏ విధంగా మంత్రముగ్ధులను చేసిందో మనందరికీ తెలిసిందే. మళ్ళీ ఇన్నేళ్ల తర్వాత, అదే స్థాయిలో భావోద్వేగాలను పండించడానికి 'గాంధీ టాక్స్' అనే మూకీ డ్రామా సిద్ధమైంది. విలక్షణ నటుడు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించబోతున్నారు. ఈ సినిమాలో మాటలు లేకపోయినా, కేవలం నటీనటుల హావభావాలు మరియు సంగీతంతోనే కథను ప్రేక్షకుల హృదయాలకు చేరువ చేసేలా ఈ చిత్రాన్ని రూపొందించబోతున్నారు.ప్రముఖ నిర్మాణ సంస్థ 'జీ స్టూడియోస్' ఈ చిత్రాన్ని గాంధీజీ వర్ధంతి సందర్భంగా జనవరి 30న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఇది మూకీ సినిమా అయినప్పటికీ.. తెలుగు, తమిళం, హిందీ, మరాఠీ మరియు మలయాళ భాషల్లో టైటిల్ కార్డులు, ప్రమోషన్లతో గ్రాండ్‌గా విడుదల కానుంది. విజయ్ సేతుపతి, అరవింద్ స్వామిలతో పాటు అందాల నటి అదితి రావు హైదరి, మరాఠీ నటుడు సిద్దార్థ్ జాదవ్ కీలక పాత్రల్లో నటించారు. మాటలు లేని ఈ సినిమాలో సంగీతమే ప్రాణం. అందుకే ఈ చిత్రానికి ఆస్కార్ విజేత, మ్యూజిక్ మాస్ట్రో ఏఆర్ రెహమాన్ అద్భుతమైన స్వరాలను అందిస్తున్నాడు. కిషోర్ పి. బేలేకర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి ఉమేష్ కుమార్ బన్సల్, రాజేష్ కేజీవ్రాల్, మీరా చోప్రా, కిషోర్ పాండురంగ్ బేలేకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.